2 లో..

చిరు ధాన్యాల సాగుపై.. అన్నదాతల ఆసక్తి..!

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

అన్నదాతలు వాణిజ్య పంటలతో పాటు కేవలం వరి ధాన్యం, మొక్కజొన్నపై మొగ్గుచూపి పంటలు పండిస్తున్నారు. ఈ క్రమంలో రైతన్నలు అష్టకష్టాలు పడి పంట కాపాడుకునేందుకు అనేక రసాయనాలను వాడడాన్ని అలవాటు చేసుకున్నారు. కాగా అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న సామెత చందంగా ప్రకృతి వైపరిత్యాలు ఒకవైపు మరో పక్క పంట చేతికి అందిన అనంతరం దిగుబడి పెరిగినప్పటికీ మార్కెట్‌లో మద్దతు ధర లేకపోవడం లాంటి ఇబ్బం దులను అన్నదాతలు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల చిరు ధాన్యాలకు మార్కెట్‌లో బలే గిరాకీ ఉండటం, వరి ధాన్యం కంటే ఎక్కువ చిరు ధాన్యాలను బుజింంచేందుకు ప్రజలు ఇప్పడిప్పడే అల వాటు చేసుకోవడంతో అలాంటి చిరుధాన్యాల సాగువైపు అన్నదాతలు చూస్తున్నారు.

- పంట మార్పిడితో అధిక దిగుబడులు
- పచ్చ, తెల్ల జొన్నలకు గిరాకి
- తక్కువ సాగునీరుతో ఎక్కువ సాగుబడి
- పాత రోజులు గుర్తుకు వస్తున్నాయంటున్న అన్నదాతలు
- రసాయన ఎరువుల వాడకానికి స్వస్తి

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 26, మే 2023 16 పేజీలు

ఎంసెట్ 2023 ఫలితాలలో అల్ఫోర్స్ ఘనవిజయం

2 లో..

సిఎం ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

2లో...

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, పోడు పట్టాల పంపిణీ, హరితహారం, ఇండ్ల పట్టాల పంపిణీ వంటి పలు అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.

రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు పెట్టవద్దు

16లో...

- సిఎంఆర్ బియ్యం డెలివరీ వేగంగా చేయాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

ముస్తాబాద్, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ పౌర సరఫరా అధికారులతో కలిసి రైస్ మిల్లులను తనిఖీ చేశారు.

ఎంసెట్ 2023 ఫలితాలలో అల్ఫోర్స్ ఘనవిజయం

మొదటి పేజి తరువాయి..

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త: గురువారం ప్రకటించిన ఎంసెట్ 2023 ఇంజనీరింగ్, అగ్రీకల్చర్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యుద్భుత ర్యాంకులు సాధించారు. ఎం.అభిరామ్ 301వ ర్యాంకు సాధించి అత్యున్నత స్థానంలో నిలిచాడు. ఏ.ఇషాంత్‌రెడ్డి 322, బి.శ్రీగోధ 356, జి.జ్యోతి 374, టి.దీపక 446, ఎం.చిన్మయ్ 542, బి.శ్రీనివాస్ 650, ఎస్.సాయినధిష్ట 681, కె.ప్రణీతరెడ్డి 752, హాస్వితరెడ్డి 818, బి.విద్యాలక్ష్మి 821, ఎస్.ధీరజ్‌కుమార్ 833, ఎన్.మనస్విని 865, ఆర్.సుహసిత 893వ ర్యాంకు సాధించారు. 14 మంది విద్యార్థులు 1000 లోపు ర్యాంకు సాధించారు. 40 మంది విద్యార్థులు 2000లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3000లోపు ర్యాంకులు, 118 మంది విద్యార్థులు 5000లోపు ర్యాంకుల సాధించి అల్ఫోర్స్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యధ్భుత ర్యాంకులు సాధించడం అల్ఫోర్స్‌కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని, ఈ మధ్య ప్రకటించిన ఐఐటీ(మెయిన్స్) ఫలితాలలో కూడ అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం సాధించింది. 450 మంది విద్యార్థులు ఐఐటీ(అడ్వన్స్)కు అర్హత సాధించడం అల్ఫోర్స్ మరో సంచలనం. పటిష్ట ప్రణాళిక విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థులు కృషి వల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘనవిజయాలు సాధించగలుగుతుంది. రాబోయే నిట్ ఫలితాలలో కూడా అల్ఫోర్స్ మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని విశ్వసిస్తున్నాను అన్నారు. ఎంసెట్ 2023 ఫలితాలలో ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

సిఎం ఉన్నత స్థాయి సమావేశంలో

పాల్గొన్న కలెక్టర్

మొదటి పేజి తరువాయి..

హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరిగింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

తలరాతను మార్చే శక్తి చేతి వ్రాతకే ఉంది

- చేతిరాత బాగుంటే పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించవచ్చు

- చేతి వ్రాతే మాస్టారు శ్రీధర్ చేతి వృత్తి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : నాటి పురాతన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకూ చేతిరాత ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ఆదిమకాలం నుండి నేటి హైటెక్ కాలం దాకా ప్రపంచ చరిత్రకు మూలాధారం అక్షరాలే.రాళ్లపైన ఉలితో అక్షరాలు చెక్కిన రాతియుగం నుండి పేపరుపై పెన్నుతో పొందికగా ముత్యాల్లాంటి అక్షరాలు రాస్తున్న ఈనాటి రాత కాలం దాకా చేతి రాత ప్రక్రియ ఎంతో పరిణామం చెందుతూ వచ్చింది. చేతిరాతను బట్ట వ్యక్తి వ్యక్తిత్వాన్ని గుర్తించడమే గాక వారి గుణగణాలనూ అంచనా వేయోచ్చంటున్నారు గ్రాఫాలజిస్టులు. ఇక అన్ని పరీక్షలు, ఇంటర్యూల్లోనూ అక్షరాలు అందంగా రాస్తే విజయం తప్పక వరిస్తుంది. విద్యార్థి దశ నుండి కూడా వ్యక్తి తనలోని భావాలు బయట పెట్టేందుకు ఉన్న ఏకైక సాధనం చేతి రాత.ఇలాంటి గొప్ప విషయాన్ని జీవన వృత్తిగా ఎంచుకున్న గడ్డం శ్రీధర్ తను సాధారణ ఎత్తు అయినా అసాధారణ ఎత్తుగా అతని కళను నిలబెడుతున్నాడు. గడ్డం శ్రీధర్ స్వగ్రామం జగిత్యాల పదవ తరగతి ఇంటర్,డిగ్రీ జగిత్యాలలో పూర్తిచేసి ఎంకం ఎంఏ ఇంగ్లీష్,బీఈడి బిపెడ్ హైదరాబాద్‌లో పూర్తి చేశాడు.తాను ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి విద్యార్థుల ఉన్నత శిఖరాలు అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.కానీ తనకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం రాకపోవడంతో 25 సంవత్సరాలుగా ప్రైవేటు ఉపాధ్యాయునిగా లెక్చరర్లుగా వివిధ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేశాడు.హైదరాబాద్‌లో హైండ్ రైటింగ్‌పై శిక్షణ తీసుకున్నాడు. శ్రీధర్ గత మూడు సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లా విద్యార్థులతో పాటు ఇతర జిల్లాలు నాతో పాటు రాష్ట్రస్థాయిలో ఎన్నో విద్యాసంస్థలలో వందల కొద్ది విద్యార్థులకు అలాగే ఔత్సాహికులకు వారితల రాతను మార్చుకునే చేతి రాతను గొప్పగా శిక్షణ ఇస్తూ గొప్ప స్ఫూర్తిని నింపుతున్నారు.ఎంత చదివాము అన్నది మాత్రమే కాదు ఏ విధంగా రాశామన్నది కూడా ముఖ్యం అని ఎప్పుడూ అంటారు గడ్డం శ్రీధర్.జగిత్యాలలో ఈ వేషవి కాలంలో అనేక ప్రైవేటు పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులలో చేతిరాతపై విద్యార్థులకు నేర్పిస్తున్నాడు.ప్రభుత్వం ప్రోత్సాహించి గురుకులాలలో ప్రభుత్వ పాఠశాలలో చేతిరాతను విద్యార్థులకు నేర్పించడానికి సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నాడు.వయసులో సంబంధం లేకుండా ఎవరైనా వారి చేతి రాతను మార్చుకోవచ్చు.ఆసక్తి కలవారు 9908553865 మొబైల్ నంబర్‌ను సంప్రదించగలరని ఈ సంవత్సరం అనేక పాఠశాలలో విద్యార్థులకు చేతిరాత నేర్పించడం జరిగిందని పదవ తరగతిలో 10 జిపిఏ రావడానికి చేతిరాత నేర్పించిన విద్యార్థుల అనేకమంది వచ్చారని పేర్కొన్నారు.



చిరు ధాన్యాల సాగువైపు

అన్నదాతల ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి..)

పలువురు రైతులు ఈ ఏడు పచ్చ, తెల్ల జొన్నల సాగును సాగు చేశారు. ఈ పజ్జొన్న పంటకు పెట్టుబడి తక్కువ, దిగుబడి ఎక్కువ రావడం, కీటక బాధలు తక్కువగా ఉండటం రసాయనిక ఎరువులు వాడటంలాంటివి లేకపోవడం, తక్కువ సాగునీరుతో ఎక్కువ సాగుబడి రావడం లాంటి ఫలితాలు వస్తున్నాయని రైతులు పేర్కొన్నారు. మార్కెట్‌లో పచ్చ, తెల్ల జొన్నలకు ఐదు వేల నుండి ఆరువేల వరకు క్వింటాకు పలకడం జరుగుతుందని అన్నదాతలు పేర్కొన్నారు. ఈ సాగుబడి పంట మార్పిడి విధానం ద్వారా చేయడం జరిగిందని మిగతా తోటి రైతు సోదరులు సైతం చిరు ధాన్యాల సాగువైపు మొగ్గు చూపాలని వారు కోరారు. వ్యవసాయ శాఖాధికారులు సైతం రైతన్నలకు ఈ చిరుధాన్యాల సాగు చేసేవిధంగా ఎప్పటికప్పుడు క్షేత్రప్రదర్శన రైతులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని రైతులు కోరారు. ప్రస్తుతం సమాజంలో పది మందిలో ఆరుగురికి మధుమేహం(షుగర్) వ్యాధితో బాదపడుతున్న విషయం తెలిసిందే. అలాంటి వారి కోసం ఆరోగ్యవంతులు సైతం ఈ చిరుధాన్యాలు ఔషదంతో పాటు అమృతంలా ఉపయోగపడుతాయని పలువురు పేర్కొన్నారు. ఏదేమైనప్పటికి పంటమార్పిడి విధానానికి అనుకూలంగా పంటలు పండించాలని వారు తెలిపారు.

మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని

విజయవంతం చేయాలి

- బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్

జమ్మికుంట,ప్రభాత వార్త: ఈనెల 30 నుండి జూన్ 30 వరకు నిర్వహించే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ పిలుపునిచ్చారు. బిజెపి జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశం జీడి మల్లేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బూత్ స్వశక్తి కరణ్ పై సమీక్ష నిర్వహించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోదీ చేసినటువంటి పాలనను గుర్తు చేస్తూ గడప గడప కు తీసుకువెళ్ళేలా ఈనెల 30 నుండి జూన్ 30 వరకు జరిగే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పట్టణ నాయకులతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రాజకీయ తీర్మానాలు ప్రవేశపెట్టి సూచనలు చేసి తీర్మానాన్ని బలపరచగా సభ్యులంతా కరతాల ధ్వనులతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సమస్యలపై చర్చించారు. దీనిపై బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రజల సమస్యకు పరిష్కారం అయ్యేలాగా చూస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, కోరే రవి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, రాజేష్ ఠాగూర్, కొలకాని రాజు, స్వరూప, మోతే స్వామి, ఎదులాపూరం అశోక్, కైలాష్ కోటి గణేష్, శ్రీనివాస్, రాజు, రాజేష్, రాకేష్ ఠాగూర్, నిరూప రాణి, రాము, ప్రశాంత్, శ్రీనివాస్, రామస్వామి, వెంకటేష్, జగన్, కిషోర్, సులోచన, మారేపల్లి అన్నపూర్ణ, బూత్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

వినోలు ప్రభాతవార్త : మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రయత్నాలు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరూరి ఫుట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు డిఆర్డిఏ వారి సహకారంతో చేసిన బ్యూటీషన్ ఉచిత శిక్షణ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు యువతలు స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పూర్తిచేసుకుని ఆర్థిక పరిపుష్టికి ఎదుగుతన్నారని అన్నారు. ఆరూరి ఫుట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ బ్యూటీషన్ వంటి స్వయం ఉపాధి రంగాలలో ఉచిత శిక్షణ అందించడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. డిఆర్డీవో పిడి శ్రీనివాస్, జడ్పివైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,ఎంపిపి మార్నేని మధుమతి రవిందర్ రావు, ఎంపిడిఓ వెంకటరమణ, సెర్స్ రాష్ట్ర ప్రాజెక్ట్ మెనేజర్ తక్కలపల్లి రవిందర్ రావు. వైస్ ఎంపిపి తంపుల మోహన్, జడ్పిటిసి ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కల్లపల్లి చందర్ రావు, ఎపిఎం చీకటి రాజ్‌కుమార్, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుకు విశేష స్పందన

- మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

- వైద్య సిబ్బంది, ఆశావర్కర్లకు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. రెండో విడత కంటి వెలుగు 100 రోజులు ముగింపు కార్యక్రమంలో భాగంగా 13వ వార్డు కొనాయిపల్లిలో కౌన్సిలర్ గడ్డమీది శ్రీనివాస్ లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోలేని పేద మధ్యతరగతి ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 200 కోట్లు వెచ్చించి ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కంటి వెలుగు పథకాన్ని ప్రశంసిస్తున్నారని, ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో పట్టణంలోని 28 వార్డులలో ప్రతి వార్డులో ఐదు రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో 18 సంవత్సరాలు నిండిన 35835 మందికి గాను 21 వేల మందికి కంటి పరీక్షలు చేయగా వారిలో 4 వేల మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. అవ సరమైన 3030 మందికి కంటి అద్దాల కోసం ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. కంటి వెలుగు కేంద్రాల్లో వైద్యశాఖ సహకారంతో మున్సిపల్ నుండి టెంట్ మరియు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. వైద్య సిబ్బంది సేవలు మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పిహెచ్ఎన్ సత్యవేద, హెల్త్ సూపర్ వైజర్‌లు ర్యూన్సీ, గంగమరాజు, రాజయ్య, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, మున్సిపల్‌వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో పోలీసుల అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద యువతీ యువకులకు పోలీస్ మీకోసం కార్యక్రమంపై ఎస్ఐ ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఖరీదైన సెల్‌ఫోన్ వాడుతున్నారని, ఎవరి సెల్‌ఫోన్ పోయినా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఐఎంఐ నెంబర్ ఇస్తే వెంటనే పట్టుకొని సెల్‌ఫోన్లను అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఐఎంఈ నెంబర్ కాపాడు కోవాలన్నారు. ఇతరుల నుండి మేం బ్యాంకు వాళ్ళమని తప్పుడు ఫక్షన్ చేసి ఓటిపి నెంబర్ అడిగితే ఎట్టి పరిస్థితిలో ఓటిపి నెంబర్ చెప్పకూడదని అలా చెబితే మన అకౌంట్లో డబ్బులు లాగేసుకుంటారని, చిన్న పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వద్దని వాళ్లు నిరంతరం సెల్‌ఫోన్ వాడడం వల్ల కంటి చూపు కోల్పోతున్నారని అత్యవసర పరిస్థితిలో తప్ప సెల్‌ఫోన్ ఇవ్వకూడదన్నారు. అందులో వచ్చే అప్లికేషన్స్ వారు ఓపెన్ చేస్తే ఫోన్ నెంబర్ లింకుతో ఉన్న మన అకౌంట్లో నుండి డబ్బులు కాజేస్తారాన్నరు. ఆడపిల్లలనుత ఎలిసిన వారి ఇంట్లో వదిలివెళ్లడం మంచిది కాదని అలా వదిలి వెళ్తే హరాష్‌మెంట్ చేస్తున్నారని ఎవరైనా పిల్లలను వేధిస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని లైసెన్స్ ఉన్న దుకాణాలను విత్తనాలు కొని తప్పనిసరిగా బిల్ చిట్టి తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు విత్తడం ద్వారా చేతికి పంట వచ్చే సమయంలో సరైన కాపు కాయకు రైతులు పెద్దఎ త్తున నష్టపోతున్నారని తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అస్వస్థతకు గురవుతున్న పట్టించుకోని పాలకులు, అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త

గోదావరిఖనిలో విపరీతమైన ఎండలతో ప్రజలు అస్వస్థతకు గురవుతున్న ఇక్కడి పాలకులు, అధికారులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ పాలకులు అధికారులతో తప్పుడు కొలతలు చూపిస్తున్నారని అన్నారు. 50 డిగ్రీలు దాటితే మజ్జిగ ప్యాకెట్లు, చలివేంద్రంలో మంచినీరు, రోడ్లపై ట్రాక్టర్లతో నీటిని చల్లించాల్సి వస్తుందని, ఇలా అధికారులతో తప్పుడు కొలతలు చూపిస్తున్నారని ఆరోపించారు. సాధారణంగా కోల్‌మైన్స్, ఇండ్రస్టీస్ ఉన్న రామగుండంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని, వేసవిలో వేరే ప్రాంతాల్లోనే 47, 48 డిగ్రీల ఉష్ణోగ్రతలుంటున్నాయని, అయినప్పటికీ ఈ ప్రాంతంలో అక్కడి లాగానే 47, 48 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయని అధికారులతో తప్పుడు కొలతలు పాలకులు చెప్పిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వెంటనే ప్రధాన ఏరియాలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, రోడ్లపై నీరు చల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే...

చందుర్తి, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు అన్నారు. చందుర్తిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా బిజెపి శ్రేణులు కదలాలని, తెలంగాణలో బిజెపి సర్కారు ఏర్పాటుకు కార్యకర్తలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. రానున్న నాలుగు నెలలు అత్యంత కీలకమని, ప్రతి కార్యకర్త అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎంపీపీ బండ మల్లేశం, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్, నాయకులు పెరుక గంగరాజు, మహేందర్‌రెడ్డి, గడికొప్పుల జీవన్, మహేష్, వెల్ది మహేష్, నాగెల్లి గణేష్, పిట్టల నరేష్, పిట్టల దేవయ్య, చింతకుంట సాగర్, అంబాల శ్రీకాంత్, బందెల వెంకటేష్, తిరుపతి నాయక్, పెరుక రంజిత్, మెంగాని రాజేందర్, దుద్యాల లచ్చిరెడ్డి, ఐతం వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

తంగళపల్లి, ప్రభాతవార్త :

సెస్ మాజీ చైర్మన్ కీర్తిశేషులు దోర్నాల లక్ష్మారెడ్డి దశదిన కర్మ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌ఱావు సిరిసిల్లలో ఆయన చిత్రపటానికి గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన వెంట టెక్స్‌టైల్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తంగళపల్లి మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఏఎంసి మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, జయరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తీపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(35) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య లావణ్య, ఇద్దరు కుమారులు మాధవరెడ్డి, ఆవన్‌రెడ్డి ఉన్నారు. మొదటి భార్య ఉండగా కథలాపూర్ మండలం నుండి లత అనే యువతిని రెండవ వివాహం చేసుకున్నాడు. ఇంట్లో కుటుంబ కలహాలతో బుధవారం పురుగుల మందు తాగగా చికిత్స కోసం ఎల్లారెడ్డి పేటలోని అశ్విని హాస్పిటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు.

మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థికసాయం

- రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి భాగ్యవ్వ అనే మహిళ గత 8 నెలల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా భాగ్యవ్వ కాంగ్రెస్ పార్టీలో ఎన్రోలర్ ద్వారా సభ్యత్వం కలిగి ఉండగా ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయలు చెక్కును కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండడంతో ఇన్సూరెన్స్ లభించడం జరిగిందన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పులి సత్యం, దేవస్వామి, గొట్టె ప్రభాకర్, బాణాల రవీందర్‌రెడ్డి, బొజ్జ మల్లేశం, సంటి ఏసుదాసు, ప్రసాద్, నారాయణ, రవి, భాస్కర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బద్దం దామోదర్‌రెడ్డి, పుల్కం లచ్చయ్య, ఆనందరెడ్డి, నరేష్, మోహన్, శ్రీహరి, శోభన్‌బాబు, కాంతారావు, రామస్వామి, శంకర్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామి అలయ 20వ వార్షికోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి అలయ 20వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేకపూజలు, కళ్యాణం, జరుపారు. ఎంపీపీ తోట నారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచు పిడుగు రాధసందయ్య,తహసీల్థార్ రాజేష్,అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని అయిలాపూర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి అలయ 20వ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో

విజయ్,నరేష్,శేఖర్,లక్ష్మినర్సయ్య,రాజు,శ్రీను,సాయి,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి...

- బిజెపి జిల్లా అధ్యక్షులు

ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త :

ఈ నెల 30వ తేదీ నుండి చేపట్టనున్న మహాజన సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 30 వరకు మహాజన సంపర్ 2 కార్యక్రమాని ్న దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రం రూపంలో ప్రతి గడపకు తీసుకెళ్లడం, కేంద్ర ప్రభుత్వ లబ్దిదారుల సమ్మేళనం, మేధావుల సదస్సు, యువ సమ్మేళనం, నియోజకవర్గంలో 5 వేల మందితో బహిరంగ సభ, యోగా దినోత్సవం, ఎమర్జెన్సీ(బ్లాక్ డే) శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భాలిధాన్ దివాస్, మన్ కీ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, గుడిసె మనోజ్, గడ్డమీద శ్రీనివాస్, బిళ్ళ కృష్ణ, గుండం బాలకృష్ణ, గజ్జెల రమేశ్, నామాల శేఖర్, రేగుల రేణుక, చిలువేరి శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, మైలరం శ్రీనివాస్, మొగిలి మహేష్, సగ్గు రాహుల్, బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ పరిపాలనను ప్రజలకు వివరించాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి

- మే 30 నుండి మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మాట్లాడారు. మే 30 నుండి జూన్ 30 వరకు మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. సుమారు 30 రోజుల పాటు జిల్లా, మండల శక్తి కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత ం చేసిన ప్రగతిని గడపగడపకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం

నుండి ఆర్థిక సంవత్సరం కాలంలో గ్రామపంచాయతీలకు విడుదలైన గ్రాంట్లను ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ రాజు, బీజేపైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, పద్మ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, రవి, కిషన్, బాబు, బాలకిషన్, రాజు, హేమంత్, వేణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తువుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

సీయం కప్‌లో భాగంగా జగిత్యాల జిల్లా జరిగే క్రీడలకు కోరుట్ల మండల హ్యాండ్ బాల్ జట్టుకు క్రీడా దుస్తువులను కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు శ్రీసాయి మల్లీ స్పెషాలిటీ డెంటల్ క్లీనిక్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ సహకారంతో క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ యువత చెడు దారుల్లో వెళ్లకుండా చదువుతో పాటూ క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీలు వెంకట్‌రెడ్డి గంగాధర్, చిలుక లక్ష్మీనారాయణ, ఎంఏ. బారీ, మండల హండ్‌బాల్ అధ్యక్షుడు గిన్నెల విద్యాసాగర్, కార్యదర్శి పెద్దబోయిని శ్రీనివాస్, కోచ్‌లు శ్రీనివాస్, రాజేష్, పీఈటీలు రవీందర్, రాజు, నవీన్‌కుమార్, శ్యామ్, విజయ్, జ్ఞానేశ్వర్, శంకర్, వేణు, సీనియర్ క్రీడాకారులు బొద్దూరి హెరాల్డ్, రాజు, శ్రీకాంత్, చిరంజీవి, నవీన్, రబ్బాని, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పైడిమడుగు జిల్లా పరిషత్ పాఠశాల 2004-05 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపు కున్నారు. ఈసందర్భంగా అటపాటలతో చిన్నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రవి, శంకర్, పూర్వ విద్యార్థులు ముత్యపు రమేష్, రషి, సందీప్, జగదీశ్వర్, రఘుపతి, రాజు, తదితరలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసల్స్‌గా నవీన్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త

ఈ నెల 28నుండి 30వ తేది వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి సీయం ఖోఖో పోటీలకు టెన్నికల్ ఆఫీసల్స్‌గా పట్టణానికి చెందిన వాసం నవీన్‌కుమార్ ఎంఎ కయ్యాడు. నవీన్‌కుమార్ ఎంపిక పట్ల రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, గంగాధర్, కోరుట్ల ఖోఖో అధ్యక్షుడు పెండెం గణేష్, యువజన సంఘ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, వ్యాయామ ఉపా ధ్యాయులు రాజు, రవీందర్, విజయ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

టీఎస్ ఎంసెట్ ఫలితాల్లో మాస్ట్రో, పీఆర్‌బీయం కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన మాస్ట్రో కళాశాల, పీఆర్‌బీయం కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. మాస్ట్రో కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంసెట్ ఫలితాల్లో పట్టణ టాపర్‌గా నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో రాగిని శ్రీహర్షిణి 13890, మ్యాకల కార్తీకేయ 18011, అగ్రికల్చర్ విభాగంలో తిరుకోవేల ప్రకృతి 15522లు సాధించారు. పీఆర్‌బీయం కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. గోనె శ్రీదేవి 4517, ఇందూరి విజయశ్రీ 14247, సబహ తైబ 16838, ఎండి సంయొద్దీన్ 19073, సాతియా 21212ర్యాంక్‌లో పాటూ 25వేల లోప 12మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల కరస్పాండెంట్స్ ఆకుల రాజేష్, పోతని ప్రవీణ్‌కుమార్, ఉపన్యాసక బృందం సభ్యులు అభినందించారు.

సెప్టిక్‌ట్యాంక్స్ క్లీనింగ్ కొరకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో సెప్టిక్ ట్యాంక్స్ క్లీనింగ్ కొరకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎండి.ఆయాజ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాల కొరకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్ర పరుచుకోవాలన్నారు. సంవత్సరాల కొద్ది ట్యాంక్‌లు శుభ్రపరచకపోవడంతో సెప్టిక్ ట్యాంక్‌లో విష వాయువులు విడుదలయ్యే ప్రమాదం ఉందన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కొరకు ప్రతి ఒక్కరు 14420టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా ఇంచార్జీ టీఎంసీ సంధ్య, సీఓ శివకుమార్, మెప్మా ఆర్‌పీలు, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

ఎమ్మెల్యే సంజయ్‌ని కలిసిన ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలసి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సంఘ భవనానికి స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఐలయ్య,ఉపాధ్యాక్షులు గోపి,రమేష్,రాములు,కోశాధికారి జున్ను మల్లేష్,సభ్యులు హనుమంత రెడ్డి,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ తోట మల్లీకార్జున్ మేనత్త,16వ వార్డుకి చెందిన బుసి రామ్ లక్ష్మణ్ తల్లి భూసి గౌరవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు డా.ఎమ్మెల్యే సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్ కూతురు రాజేష్, తోట మల్లీకార్జున్, అశోక్, గంగారెడ్డి, మల్లయ్య, లచ్చన్న, మధు,శ్రీకాంత్, మనోజ్, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు కలిసే ఆలోచనలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి ఎంపిడిఓ లలిత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ల మధ్య తలెత్తిన వివాదం కలెక్టర్ కార్యాలయానికి చేరనున్నట్లు తెలిసింది. శుక్రవారం ఎంపిపి ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌తోపాటు కార్యాలయానికి చెందిన కొంత మంది సిబ్బంది కలెక్టర్‌ను కలిసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. తమను ఉద్దేశ్యపూర్వకంగానే ఎంపిడిఓ వేధిస్తున్నట్లు కలెక్టర్‌కు వారు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యార్థులకు పురస్కారాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీ డియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జెట్ల రాజారాం మాట్లాడుతూ కురుమ విద్యార్థులు విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని, బాలికల విద్యకు ప్రోత్సా హం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో కురుమ సంఘ భవనంకు స్థలం మంజూరు చేయాలన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి , వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించినందున తెలంగాణ ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలుపు తున్నామని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జీవితగాధ, ఆత్మ బలిదానాన్ని పాఠ్య పుస్తకాల్లో పాఠంగా ముద్రించాలని కోరారు. జిల్లాలో కురుమలకు రాజకీ యాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు లింగన్న, రమాదేవి, సంజీవ్, సాయినాథ్, దేవన్న, భోజారాం, మల్లేష్, భోజన్న, అవర్గ ముత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

మానేరు బ్రిడ్జీ పై నుండి పడి కింద పడ్డ హైజాక్స్

-- మిషన్ డ్రైవర్ మృతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గుంపుల గ్రామ పరిధిలో మానేరు నదిపై నిర్మించిన శ్రీ రామభద్ర వంతెన (బ్రిడ్జీ) పై నుండి హైజాక్స్ కాంక్రీట్ మిషన్ మానేరులో పడి డ్రైవర్ మృతి చెందాడని సమాచారం అందిన వెంటనే పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలంకు చేరుకుని వివరాలు సేకరించి ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ.... ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామ శివారులోని మానేరు వాగు బ్రిడ్జీ మీద ఉదయం సుమారు 10.30 నిమిషాల సమయంలో హైజాక్స్ కాంక్రీట్ వెహికల్ ఏపి 21 బిఎం 6597 ను డ్రైవర్ విజయ్ సాకేత్ తండ్రి రాదే సాకేత్ 20 సంవత్సరంలో డ్రైవర్ మధ్యప్రదేశ్ వ్యక్తి తన వెహికల్ ని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన వెహికల్ జాయింట్ వీల్ రాడ్ విరిగి అదుపు తప్పి వెహికల్ తో పాటు బ్రిడ్జీ మీద నుండి కింద పడగా బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే డ్రైవర్ విజయ సాకేత్ చనిపోయాడని సూపర్‌వైజర్ పోతుగంటి శ్రీధర్ తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాడిని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి గవర్నమెంట్ హస్పటల్ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

బాలరాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి కెకె మహేందర రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి నియోజక వర్గంలో విస్తృ తంగా పర్య టించారు. ఆపదలో ఉన్న పార్టీ అనుయాయులను ప్రత్య క్షంగా కలుస్తూ వారికి మనో నిబ్బరాన్ని కలిగి ంచారు. అందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండ లం రాచర్లగొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు, ఆర్ఎంపి డాక్టర్ పందిర్ల బాలరాజు గౌడ్ గత ఆరు రోజుల క్రితం పరమపదించారని తెలిసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బాలరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాలరాజు గతంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట్ మండల అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, సద్ది లక్ష్మారెడ్డి, ముష్కం దత్తాద్రిగౌడ్ తదితరులున్నారు.

సీనియర్ విలేఖరి సామ లింగమూర్తి కి కొవ్వొత్తులతో నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ బస్టాండ్ దగ్గర మండల సీనియర్ విలేఖరి సామ లింగమూర్తి ఫోటో దగ్గర గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ జర్నలిస్ట్ పాత్రకు వన్నెతెచ్చిన లింగమూర్తి కుటుంబానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంలో లింగమూర్తి పాత్ర కీలకమని ప్రతి రోజు మండలంలోని సమస్యలను బలంగా వినిపిస్తూ ప్రజలతో మమేకమై అందరితో అప్యాయంగా మాట్లాడే వారని అన్నారు. తాము ఒక మంచి మిత్రుని కోల్పోయామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వారికి స్థానిక ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జీగురు రాజేందర్, మేర శంకరయ్య, బండారి చంద్రయ్య, మాటూరి నర్సయ్య, కంది వెంకట రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, వీళ్ళ రాజయ్య, సిరిసేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

పాలకుర్తి, ప్రభాతవార్త.

ఓ యువతి విషయంలో రెండు గ్రూపుల మధ్య తలెత్తిన వివాదం.. దాడులు దిగడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుకు దారి తీసింది. బసంతనగర్ ఎస్ఐ చలువ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం... పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లికి చెందిన ఎస్సీ యువకులకు, పెద్దపల్లి మండలం రాగినేడుకు చెందిన కొంత మంది ఇతర వర్గాల చెందిన యువకులకు మధ్య బుధవారం గొడవ జరిగింది. ఒక యువతి విషయంలో ఈ రెండు గ్రూపుల మధ్య వివాదం తలెత్తింది. దీంతో బుధవారం రాత్రి వేళలో రెండు గ్రూపులకు చెందిన యువకులు బసంతనగర్ ఎయిర్ పోర్టు వద్ద పరస్పరం గొడవకు దిగారు. ఒకరినొకరు దుర్భాషలాడటమే కాకుండా భౌతిక దాడులకు పూనుకున్నారు. ఈ దాడిలో పాలకుర్తికి చెందిన రావుల శివ, ఈసాలతక్కళ్లపల్లికి చెందిన రడపాక వివేక్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివేక్ తలకు తీవ్రమైన గాయం అయ్యింది. కులం పేరుతో తమపై దాడికి దిగారని రడపాక వివేక్, రావుల శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాగినేడుకు చెందిన పొన్నం మహేష్ గౌడ్, కొండ మనోజ్ పటేల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ పేర్కొన్నారు.

తాగునీటి కోసం ఇక్కట్లు

-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

-ఇబ్బందుల్లో గ్రామస్తులు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని గాజిలి(సెర్‌గూడ) గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా సరఫరా కావడం లేదు. దీంతో ఈ గజిలి గ్రామాల ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. గజిలి గ్రామ సమీపంలోని వ్యవసాయ బోరుబావి నీటిని తీసుకొచ్చి తాగాల్సి వస్తుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఈవిషయమై మిషన్ భగీరథ శాఖ ఈఏ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా సరఫరా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మెటుపల్లి వార్త

అర్హులకు మాత్రమే దళితబంధు వర్తింపజేయాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని అర్హులైన దళితులకు మాత్రమే వర్తింప జేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్‌పల్లి మండలాధ్యక్షుడు గోరు మంతుల ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులైన దళితులకు కాకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే వర్తింపజేస్తున్నారాని తెలిపారు. ఒక్కొ దళితబంధు యూనిట్‌కి రెండు నుండి మూడు లక్షల నిధులను బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలు నొక్కేస్తున్నారాని స్వయంగా ముఖ్య మంత్రి కెసిఆర్ చెప్పడం రాష్ట్రంలో ఎంత దోపిడి జరుగుతుందో తెలుస్తుందని దీని వల్ల దళితుల్లో పేదలు పేదలుగా మిగిలిపోతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో నిరుపేదలైన దళితులు ఎంతో మంది ఉన్నాగాని వారికి ఇవ్వకుండా ఎమ్మెల్యేలు వారికి ఇష్టం వచ్చిన వారికి, బిఆర్ఎస్ నాయకులకి, కార్యకర్తలకు దళితబంధు ఇవ్వడం పేద దళితులకు అన్యాయం చేసినట్లేనని తెలిపారు. మలి విడతలోనైనా నిజమైన అర్హులకు దళిత బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం

రూ. 86.92 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయంలో మొత్తం 22 రోజులకు గాను భక్తులకు వివిధ కానుకల రూపంలో సమర్పించిన వాటిలో నగదు రూ. 86.92 లక్షల 55,600 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా మిశ్రమ బంగారం 9 గ్రాములు, మిశ్రమ వెండి రెండు కిలోల 150 గ్రాములు, విదేశీ కరెన్సీలు 40 భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ మారుతి స్వామి, ఆలయ ఈవో వెంకటేష్, అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సంపత్, శివశక్తి సేవ సమితి ఇంచార్జీ ఇమ్మడి శెట్టి సతీష్ (పండు) ఆర్గనైజర్ గరిగే అనురాధ ఆధ్వర్యంలో 351 మంది సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ

రాష్ట్రం అభివృద్ధి

మానకొండూర్ శాసనసభ్యుడు డా.రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :

అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖర్‌రావు పాలనలో తెలంగాణ రాష్ట్రంతో పాటు మాన కొండూర్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మాన కొండూర్ శాసన సభ్యుడు డా.రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం తొలిపొద్దు పర్యటనలో భాగంగా మానకొండూర్ మండలంలోని మానకొండూర్, శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, రంగపేట, అన్నారం గ్రామాలలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటిస్తూ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కళ్యాణలక్ష్మీ, సీఎమ్మార్ చెక్కులు పంపిణీ చేశారు. పల్లెల్లో ఎమ్మెల్యే పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధిపై చర్చిస్తూ, సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు పృథ్వీరాజ్, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, కిషన్, రుద్రవరం పద్మప్రభాకర్, కోల వీరేశం, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంకు చెందిన ఐతరవేణి రమేష్ అనే నిరుపేద యువకుడు ఇటీవల వడదెబ్బ తగిలి మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులకు గురువారం గల్ఫ్ ముదిరాజ్ సంఘం ఎన్ఆర్ఐ, మల్యాల బిసి కాలనీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి చెందిన రూ. 36300 ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొజ్జ నర్సయ్య, కత్తర్ అధ్యక్షులు నర్సయ్య, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి రాకేష్, సాయన్న, సతీష్, దేవయ్య, నరేష్, రవి, గంగారం, రమేష్, పిట్టల రవి, ఆరే రవి, గంగ నర్సయ్య, కత్తర్ కమిటి సభ్యులు గడుగు శ్రీనివాస్, మల్లేష్, గడుగు దేవయ్య, రవి, నాగరాజు, ఆంజనేయులు, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు

పోలీసులకు సహకరించాలి

-- మల్యాల ఎస్ఐ తీగల అశోక్

మల్యాల, ప్రభాత వార్త:

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు సహకరించాలని మల్యాల ఎస్ఐ తీగల అశోక్ కోరారు. గురువారం ఆయన మేడిపల్లి నుండి బదిలీపై వచ్చి మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మండలంలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయమని, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు మల్యాల మండలంలో ఉన్నందున కొండగట్టు ప్రాంతంలో నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా ప్రజలు పోలీసులతో సహకరించి అనుమానిత వ్యక్తుల పట్ల సమాచారం అందించి నేరాలను అదుపునకు సహకరించాలని అన్నారు. అనంతరం ఆయన మల్యాల సర్కిల్ కార్యాలయంలో సిఐ రమణ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

స్పెషల్ సానిటేషన్ పారిశుద్ధ్య

పనుల పర్యవేక్షణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని 4వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ సానిటేషన్ పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఔట్స్ కట్ ఏరియా, మెయిన్ డ్రైన్ మురికి నాళాలు జెసిబి ట్రాక్టర్ల ద్వారా మురికి కాలువలు తీయించి ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలిస్తున్నట్లు తెలిపారు. అదనంగా పారిశుద్ధ్య సిబ్బందిచే నాలగవ వార్డులో మురికి కాలువలు తీయించనున్నట్లు తెలిపారు. రాబోయే వర్షకాలం దృష్ట్యా అవుట్స్ కట్ ఏరియా పెద్ద మురికి కాలువలు తీయించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ చెత్తను మురికి కాలువల్లో పారవేయకండా మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ప్రజలు తాము వినియోగించిన పాతబట్టలు, దుప్పట్లు, బుక్స్ మున్సిపల్ కార్యాలయంలోని ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు తీసువచ్చి ఇచ్చినచో వాటిని పేద వారికి అందించినున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజిబ్, నిజాం, వార్డు ఆఫీసర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తనుగుల - గుంపుల బ్రిడ్జి పై నుండి

సిమెంట్ మిక్సర్ లారీ కింద పడి డ్రైవర్ మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని తనుగుల - గుంపుల బ్రిడ్జీ పై నుండి ప్రమాదవశాత్తు అదుపు తప్పి సిమెంట్ మిక్సర్ లారీ వాగులో క్రింద పడి పోయి మధ్యప్రదేశ్ కు చెందిన సిమెంట్ మిక్సర్ లారీ డ్రైవర్ (30) లారీలోనే ఇరుక్కుపోయి అక్కడి కక్కడే మృతి చెందారు. వాహనం అదుపు తప్పి వంతెన పై నుంచి కింద పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బ్రిడ్జీ సైడ్ వాల్ దెబ్బతింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా ముసిగిన

రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఇందులో భాగంగా బుధవారం రాత్రి రేణుక ఎల్లమ్మ బోనాలు గౌడ కులస్థులు ఇంటికో బోనం చేయగా మహిళలు నెత్తిన ఎత్తుకుని డప్పుచప్పులతో శివసత్తుల పూనకంలో ఊరేగింపుగా ఆలయానికి

తరలివెళ్ళారు. బోనాలలో తెచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గౌడ శెట్టి, పంబాల పూజారుల ఎల్లమ్మ వేషధారణ పోతరాజుల నృత్యాలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో సురమాంబ దేవి కంఠమహేశ్వర కళ్యాణం రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం ను కళ్యాగాలను కన్నుల పండుగగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పైడిపల్లి ఆనందం గౌడ్, కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు పైడిపల్లి అయోధ్య గౌడ్, కమిటి సభ్యులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, గుర్రపు తిరుపతి గౌడ్, పొన్నం వెంకట రమణ గౌడ్, పైడిపల్లి పెద్ద భీమయ్య గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, పైడిపల్లి మల్లిఖార్జున్ గౌడ్, మండ ఎల్లయ్య గౌడ్, గౌడశెట్టి పూజారి తిరుపతితో పాటు గౌడ కులస్థులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో ఘనంగా స్వేరోస్

విక్టరీ డే సంబురాలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మాజీ గురుకులాల కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ సమక్షంలో అతి పిన్న వయసులో ప్రపంచ రికార్డ్ నెలకొల్పుతూ పూర్ణ-ఆనంద్ స్వేరోలు ఎవరెస్ట్ శిఖరం ఆధిరోహించిన సందర్భంగా పట్టణంలో జిల్లా స్వేరోస్ నాయకులు, గురుకులా పాఠశాల తల్లిదండ్రుల సమక్షంలో గురువారం కేక్ కట్ చేసి కార్మికులకు, రిక్షా సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాడలో, ప్రతి గ్రామంలో పట్టణాలలో స్వేరోస్ విక్టరీడేగా ఈరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్వేరో అధ్యక్షుడు ఉయ్యాల రమేష్ స్వేరో, గోరుమంతలు సురేంధర్, శనిగారం ప్రశాంత్, బత్తుల లక్ష్మణ్, తరి స్వామి, కురుమ దేవయ్య, నీరటి నరేంధర్, తాండ నర్సయ్య, అచ్చ లింగం, మద్దెల నారాయణ, భూరం నర్సయ్య, పాలెపు రమేష్, ముస్కుట రాజం, శేఖర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త

మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన వేములవాడ రమాలింగాచారి (60) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

న్యాప్‌కాబ్ ఛైర్మన్ కొండూరి

రవీందర్‌రావుకు వినతి పత్రం అందజేత

గంభీరావుపేట, ప్రభాతవార్త :

ఐకేపి వివోఏలను సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మండల ఐకేపి విఏలు న్యాప్‌కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. గంభీరావుపేట మండల విఏఏలు తమకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, తెలంగాణ గ్రామీణ పెదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న వివోఏలకు, మహిళా సంఘాలకు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో తెలియజేస్తూ చైతన్య పరుస్నామని వివరించారు. గత 20 సంవత్సరాలు తాము విఏఏలుగా విధులు నిర్వహిస్తున్నా తమను ఏ ప్రభుత్వ గుర్తించలేదన్నారు. తెలంగాణ రాష్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో విఏఏలను గుర్తించి రూ.5వేల గౌరవ వేతనం అమలు చేయడం జరగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇలాంటి ప్రభుత్వంలో పనిచేయడం గౌర్వంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల ప్రకటించిన 30శాతం పీఆర్‌సి తమకు కూడా వర్తింపచేయాలని వినతి పత్రంలో కోరారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో నిత్యవస సరుకుల ధరలు పెరిగి ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం సరిపోవడంలేదన్నారు. తమ బాధలను గుర్తించి ఇప్పటికైన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తమను గుర్తించి తమకు కనీస వేతనం రూ.18వేలు అమలుచేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని, హెచ్‌ఆర్ఏ కల్పించాలని, సెల్ఫ్ నుండి ఐడి కార్డులు అందించి తమకు న్యాయం చేయాలని, తమ డిమాండ్‌లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో మండలానికి చెందిన విఓఏలు కే.దేవలక్ష్మి, కార్యదర్శి శిరీష, కోశాధికారి జయ, రజిత, సంతోషి, పద్మ, మంజుల, సంధ్య, శైలజ, లక్ష్మి, వాణి, నవీన లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 8న సెస్ వార్షిక మహసభ

- గ్రామ ప్రాతినిధ్య సభ్యులు విజయవంతం చేయాలి

- సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామరావు

సిరిసిల్ల బ్యూరో, మే 25, ప్రభాతవార్త :

వచ్చే నెల 8న సహకార విద్యుత్ సరఫరా సంఘం 49వ వార్షిక మహసభ నిర్వహిస్తున్నట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామరావు వెల్లడించారు. గురువారం సిరిసిల్ల సెస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 8న ఉదయం 10 గంటలకు స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో మహసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహసభలో 2018 నుంచి 2022 వరకు అడిట్, జమ, ఆస్తి అప్పుల పట్టికలు ఆమోదం, 2018 నుంచి 2020 వరకు అంచనా బడ్జెట్ వాస్తవ ఆదాయ వ్యయాలను ఆమోదించేందుకు ఎజెండాలో పొందుపర్చినట్లు తెలిపారు. 2018 నుంచి 2022 వరకు కొత్తగా చేర్చుకున్న సభ్యులకు కేటాయించిన వాటాను ఆమోదం, 2023-24 అంచనా బడ్జెట్‌కు ఆమోదం తెలుపుటకు మహసభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఇకపై ఎన్‌పిడిసిఎల్ అనుసరిస్తున్న విదానాలను సెస్‌లో అమలు చేయుట, సెస్ పరిధిలో వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు న్యూడిల్లీ ఆర్ఈసి రుణం లేని పక్షంలో ఏదైనా సంస్థ ప్రాజెక్ట్‌ను చేపట్టేందుకు మీటర్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం కోసం మహసభలో ప్రవేశపెడుతున్నట్లు చైర్మన్ రామరావు తెలిపారు. సంస్థ పరిధిలోని సెస్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్తగా నిర్మించడం, ప్రస్తుతం అమలులో ఉన్న సెస్ ఉద్యోగుల అన్ని సర్వీసు నియమ నిబందనలను రద్దుచేస్తూ ఉద్యోగుల నూతన సర్వీస్ నిబందనలు, స్టాపింగ్ ప్యాటర్న్ మహసభ ఆమోదం కోసం పొందుపర్చడం జరిగిందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు అవసరమైన సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ద్వారా నియమిం చేందుకు , పాలకవర్గ సభ్యుల సిట్టింగ్ ఫీజు పెంచుటకు మహసభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 8న గురువారం నిర్వహిస్తున్న మహసభను గ్రామ ప్రాతినిద్య సభ్యులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సెస్ ఎండి రామకృష్ణ, ఆకౌంట్స్ ఆఫీసర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వకెట్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

మాలమహానాడు జిల్లా అధ్యక్షులు

దోసల చంద్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త :

దళిత బంధులో జరగుతున్న అవీనితిని ప్రశ్నించిన దిళిత న్యాయవాది యుగెందర్‌పై తుంగతుర్తి ఎంఎల్ఏ గాధం కిషోర్ అనుచరులు దాడిచేయడాన్ని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం గురువారం తీవ్రంగా ఖండించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దళిత బంధులో అవినీతి జరిగిందని స్వయాన ముఖ్యమంత్రి అంగికరించి అవినీతికి పాల్పాడిన ఎంఎల్ఏల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని తెలిపారు. అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదిపై ఎంఎల్ఏ అనుచరులు దాడికి పాల్పడడం సోచనీయం అన్నారు. రాజకీయ తప్పిదంగా అర్హులైన దలితులందరికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఎమ్మార్పిఎస్ కొడుకులకు కూడా దళిత బంధు ఇచ్చామని ఒక దళిత ఎమ్మెల్యేగా ఉండి దళితులపై పరుషపదజాలం వాడడం సమర్థనీయం కాదన్నారు. అనుచరుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న న్యాయవాదికి మెరుగైన వైద్యం అందించి దాడికి పాల్పడిన వారిని తక్షనమే అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. తుంగతుర్తి ఎంఎల్ఏ గాధరి కిషోర్ నియోజకవర్గంలో శాంతి బద్రల సమస్యను సృష్టించడం సరికాదన్నారు. ప్రశ్నిస్తున్న నాయకులు, జర్నలిస్టుల, మేదావుల మీద దాడి చేయడం విచారకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ తగిన చర్యలు తీసుకోవలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, లక్కం బాబు, రాకేష్, పిట్ల రవి, సత్యం, ఎగదండి రాజేందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు విత్తనాలు ఎమ్మార్పీ ధరకే అమ్మాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ఎరువులు విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్‌కి అమ్మాలని పెద్దపల్లి జిల్లా ఏడిఏ శ్రీనాథ్ అన్నారు. గురువారము కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని రైతు వేదిక నందు కాల్వ శ్రీరాంపూర్,ఓదెల విత్తన,ఎరువుల, పురుగు మందుల వ్యాపారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని వ్యాపారులకు సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుంటే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు,ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు,ఎరువుల అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. మండల వ్యవసా యాధికారి నాగార్జున మాట్లా డుతూ వ్యాపారులు తనయొక్క బిల్ బుక్ అలాగే స్టాక్ ప్రతి రోజు విధిగా అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ,వ్యాపారులు పాల్గొన్నారు.

సెస్ డైరెక్టర్ కుటుంబాన్ని పరమార్శించిన కొండూరి

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండల సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు కుటుంబాన్ని న్యాప్‌కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు గురువారం పరమార్శించారు. సెస్ డైరెక్టర్ మాతృమూర్తి గత రెండు రోజుల క్రితం మరణించగా ఆయన కుటుంబాన్ని పరమార్శించి ఓదార్చారు. ముందుగా సెస్ డైరెక్టర్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానిక తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గంభీరావుపేట ఎస్ఎస్ కేబుల్ రిపోర్టర్ అబ్దుల్‌రహీం ప్రమాదానికి గురవగా ఆయనను కొండూరి కలిసి పరమార్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట శ్రీగాధ గ్రామ సర్పంచ్ కత్తుల బాబు, వేంకటస్వామిగౌడ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, వహీద్, పలువురు నాయకులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళాలని బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు పిలుపునిచ్చారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలుచేసున్న పథకాలను నెల రోజుల పాటు ఇంటింటికి చేరవేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా తెలిపారు. ప్రతి ఒక్క బీజేపి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి తెలియజెప్పాలన్నారు. కార్యక్రమంలో బీజేపి మండలశాఖ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, బీజెపిఎం జిల్లా ఉపాధ్యక్షులు పర్శగౌడ్, నాయకులు కొమ్మపల్లి దేవయ్య, అరవింద్, రాజ్‌కుమార్. మహేశ్‌యాదవ్, రమేష్, విఘ్నేష్‌గౌడ్, దమ్మ శ్రీనివాస్, ప్రభాకర్, అంజనేయులు, వెంకన్న, ప్రమోద్, బట్టు ప్రవీన్, గాండ్ల అంజనేయులు, ప్రశాంత్‌రావు, అన్వేష్, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరుకు ఎమ్మెల్యే హామీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని గురువారం ఎలిగేడు ఎస్సీ కాలనీ నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలవగా వెంటనే స్పందించి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రొప్టింగ్ కాపీ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి చంద్రయ్య,దుర్గయ్యలతో పాటు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు భరోసానిస్తున్న నియంత్రణ చట్టం

- తాజాగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సాహస్

జగిత్యాల,ప్రభాతవార్త : ప్రభుత్వ పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగినులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నియంత్రణ, నిషేధ, పరిష్కారం చట్టం-2013ను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుండటంతో మహిళా ఉద్యోగినులకు భరోసా నిస్తోంది. జగిత్యాల జిల్లా ఆవిర్భావం నుంచి జరిగిన వేధింపుల సంఘటనల్లో వేధించిన వారిపై సత్వర చర్యలు కలెక్టర్, ఎస్పీలు తీసుకున్నారు. జిల్లాలో మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని ఎంపిడివో వేధించగా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. జిల్లాలో ఓ పోలీసు సబ్ డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పనిచేసే మహిళా కానిస్టేబుల్‌ను ఓ ఎస్సై లైంగిక వేధింపులకు గురిచేయగా ఎస్పీ విచారణ చేసి ఆ ఎస్సైని వీఆర్‌లో ఉంచి తగు చర్యలు తీసుకున్నారు. జగిత్యాల మండలం సంఘంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మరో ఉపాధ్యాయుడు కలిసి వేధింపులకు గురిచేయగా జిల్లా విద్యాధికారి జాప్యం చేస్తుండడంతో అప్పటి జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకున్నాడు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో టిబిసి ఉద్యోగ జెఎసి గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో చేసిన సర్వే ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో, ఖార్ఖానాల్లో, కంపెనీల్లో 9656 మంది వరకు మహిళలు పనిచేస్తున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో 3609 మంది మహిళా ఉద్యోగినులుండగా వైద్యశాఖ సింహభాగం మహిళా ఉద్యోగినులున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో, కార్ఖానాల్లో, కంపెనీల్లో పనిచేస్తున్న ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినుల కోసం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి అవగాహన కోసం న్యాయవాది, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2023 ముఖ్యాంశాలు..: సుప్రీంకోర్టు మార్గదర్శకాల ఆధారంగా లైంగిక వేధింపులు అనే దానికి ఈ చట్టంలో నిర్వహించారు. లైంగిక చర్యల కోసం ఒత్తిడి, అసభ్య ద్వందార్థాల వ్యాఖ్యలు, సైగలు, మానసికంగా, శారీరకంగా వేధింపులు, అశ్లీల చిత్రాలు, వీడియోలు చూపించడం, వంటివి లైంగిక వేధింపుల కింద వస్తాయి. మహిళా

ఉద్యోగినులు, ఉపాధ్యాయులు, దినసరి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, తాత్కాలిక మహిళా ఉద్యోగులు, కార్యాలయాలకు పనులపై వచ్చే మహిళలు, శిక్షణ కోసం వచ్చే మహిళలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు, ఖార్ఖానాల్లో పనిచేస్తున్న మహిళలు ఈ చట్టం పరిధిలోకి వస్తారని హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.

కమిటీ విధులు..: వేధింపుల నిరోధక కమిటీని జిల్లాల్లో కలెక్టర్లు ఏర్పాటు చేస్తారు. బాధిత మహిళా ఉద్యోగికి అండగా ఉంటూ 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలి. కమిటీలో అధికారుల, ఉద్యోగుల, కార్మికుల, సామాజిక సేవల, చట్టాలపై అవగాహన ఉన్న 10 మంది సభ్యులను నియమించాలి. కమిటీకి రూ.50 వేలు జరిమానతో పాటు సస్పెన్షన్, పదోన్నతుల నిలిపివేతకు వీలుంది. బాధిత మహిళా ఉద్యోగిని ఐపిసి కింద కేసు వేయదల్చుకుంటే ఆమెకు కమిటీ, అధికారులు సహకరించాలి. స్వచ్ఛంద బదిలీ కోరినా ఉత్తర్వులు ఇవ్వాలి. నిరోధక కమిటీలు సరిగా పనిచేయకపోతే వారిపై, ఆ శాఖల సంస్థల అధికారులపై యాజమాన్యాలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారు.

మహిళా ఉద్యోగినులకు అండగా నియంత్రణ చట్టం..: హరి అశోక్‌కుమార్ న్యాయవాది, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు, టీ బిసి ఉద్యోగ జెఎసి జగిత్యాల జిల్లాలో లైంగిక వేధింపుల నియంత్రణ చట్టం-2013 అమలుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తగు చర్యలు తీసుకుంటున్నారు. నిబ్బరంతో విధులు నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని మా టీ ఉద్యోగుల జెఎసి జిల్లా చైర్మన్ భోగ శశిధర్, కో చైర్మన్ ఎండి వకీల్ ఆధ్వర్యంలో సూచిస్తున్నాం. తాజాగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సాహస్ అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. వీరు వెబ్‌సైట్ అలాగే 7331194540 నెంబర్ ద్వారా నిత్యం అందుబాటులో ఉంటారు. అత్యవసర సమయంలో ఫోన్‌ద్వారా సహకారం అందిస్తారు. పనిచేసే చోట వేధింపులు జరిగితే సాహస్‌కు ఫిర్యాదు చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది.

బూటకపు మాటలతో రైతులను మభ్య పెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బూటకపు మాటలతో రైతులను మభ్య పెడుతోందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, నాయకులు కౌశిక హరిలు విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు గాను ఈ నెల 23 నుంచి జిల్లాలోని పెద్దపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం మండలాల్లోని ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి, రైతులకు భరోసా కల్పించి, వారు రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోల్ల సమస్యలపై ఈ మే 30న రైతు ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో మీనామేషాలు లెక్కించడం వల్ల నెలన్నర గడుస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ఇప్పటికీ ధాన్యం కుప్పలుగా ఉన్నాయని మండిపడ్డారు. మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం బస్తాకు 8కిలోల చొప్పున తరుగు తీయడం నీచమైన చర్యగా అభివర్ణించారు. దేశానికి అన్నం పెట్టే రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని, బిజెపి పార్టీ పక్షాన ఈ నెల 30న జిల్లా కలెక్టరేట్ ముందు వేలాది మంది రైతులతో కలిసి ధర్నా

చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ పరిసర ప్రాంతాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు. వారి వెంట కన్నం అంజయ్య, ఠాకూర్ రామ్‌సింగ్, పర్వ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాస రావు, తొడుపు నూరి కృష్ణమూర్తి, పుట్ట రవి, మారం వెంకటేశం, పెండ్యాల కుమార్, స్వామి, లక్ష్మినారాయణ, రవి తదితరులున్నారు.

బుక్కెడు బువ్వ తినిపో బిడ్డ

- ఎమ్మెల్యే రసమయిపై అభిమానాన్ని చాటుకున్న ఓ....అవ్వ

మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ ప్రజాధారణ రోజురోజుకు ఎంతగానో పెరిగిపోతుంది. గురువారం మానకొండూర్ మండలం వెల్ది గ్రామంలో తొలిపొద్దు పర్యటనలో భాగంగా పర్యటిస్తూ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రసమయి పంపిణీ చేశారు. గ్రామంలోని ఓ లబ్ధిదారి ఇంటికి చెక్కు అందజేయడానికి వెళ్లగా న్యాత తార అనే ఓ అవ్వ తన ఇంటిముందు కట్టెల పొయ్యిపై వంట చేస్తుంది. ద్విచక్ర వాహనంపై వెళ్లిన రసమయిని చూసిన ఆ..అవ్వ ఎమ్మెల్యేకు ఎదురుగా వెళ్లి బిడ్డా రసమయి బుక్కెడు బువ్వ తినిపో అంటూ ఎదురొచ్చి ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ బిడ్డ ఎమ్మెల్యే రసమయి బుక్కెడు బువ్వ తినిపో అంటూ ప్రేమగా ఆలింగనం చేసుకుంటూ తన ఇంటికి స్వాగతం పలికింది. పేదప్రజల కష్టం విలువ తెలిసిన నాయకుడు, ప్రజాసేవకుడయిన రసమయి ఆమే ఇంటి ముందు నేలపైనే కూర్చొని అవ్వతో కాసేపు ముచ్చటించారు. మాలాంటి పేదోళ్లకు ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి పైసలు ఇచ్చి కేసీఆర్ సారు పెద్ద కొడుకు అయితే నువ్వు సిన్న కొడుకులయ్యింద్రు, పొయ్యిమీద టమాట కూర ఉడుకుతాంది కొంచం బువ్వ తినిపో బిడ్డా అంటూ అవ్వ అన్న మాటలకు రసమయి చెలించిపోయాడు. అవ్వా నీ ప్రేమ నామీద ఎప్పుడు

ఇట్లనే ఉండాలే, మీలాంటి ఎంతోమంది అవ్వలను సీఎం కేసీఆర్ గుండెల్లో పెట్టుకొని సాదుకుంటుండు. ఇగో నీమనమరాలు శ్వేత పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు పంపిండు అంటూ చెక్కుతో పాటు చీరను ఎమ్మెల్యే అందజేశారు. చెక్కులు అందజేయడంతో ఆకుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మీవీరేశం, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే ఎంసెట్‌లో పారమిత విద్యార్థుల హవా

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త: స్థానిక నగరంలో పారమిత పాఠశాలలోని సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ విద్యార్థులు ఎంసెట్ ఫలితాల్లో మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో రెండు వేల లోపు ముగ్గురు విద్యార్థులైన మెహతాబ్, హర్షవర్ధన్ రెడ్డి, తేజేశ్వర్ అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. నాలుగు వేల లోపు నలుగురు విద్యార్థులు, ఐదు వేల లోపు ఐదుగురు విద్యార్థులు, ఆరువేల లోపు ఏడుగురు విద్యార్థులు, పదివేల లోపు 11 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని, మొత్తం 40 మంది విద్యార్థుల ఇంజనీరింగ్ విభాగంలో పరీక్ష రాయగా 97.5% విద్యార్థులు అర్హత సాధించారు. అదేవిధంగా మెడికల్ విభాగంలో 100% విద్యార్థులు అర్హత సాధించారని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ ఈ.ప్రసాదరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్‌రావు, రశ్మిత, వియుఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకర్, సమన్వయకర్త ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశాల లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్‌నిర్మాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: శ్రీశాల లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్‌నిర్మాణంకు శంకుస్థాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు అన్నారు. గురువారం దేవాలయం నిర్మాణంకు 25వేల రుపాయల విరాళం చీటి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా చీటి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభత్వం దేవాలయ పునర్‌నిర్మాణంకు ఎంతో ప్రాముఖ్యతను వహించడం జరుగుతుందని అన్నారు. దేవస్థాన పునర్‌నిర్మాణం అంత్యవైభవంగా నిర్మించాలని ఈవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఎంసెట్ 2023 ఫలితాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ర్యాంకుల సునామీ ప్రభంజనం

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త: గురువారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, అత్యుత్తమ ర్యాంకులు సాధించారని చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ యు.మోహన్ సాయి 256, ఎ.కీర్తన 896, కె.డింపుల్ జస్టినా 1092, మధుకర్ 1109, ఎస్.శ్రీనివాస్ 1902, బి.సాయివినీత్ 2078, ఐ.రమణీ 2770, డి.వంశీకృష్ణ 2943, డి.కార్తీక్ 2958, 5000లోపు 12 ర్యాంకులు ఇంకా 10000 లోపు 28 ర్యాంకులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యేకంగా, పరోకంగా తోడ్పడిన శ్రీచైతన్య జూనియర్ కళాశాలల అధ్యాపక బృందానికి కృతజ్ఞాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైనత్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తున్న న్యూ మిలీనియం ప్లే స్కూల్

- అన్ని రకాల వసతులతో పిల్లలకు విద్యాబోధన
- పిల్లల బంగారు భవిష్యత్తే మా లక్ష్యం
- న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త: అంతర్జాతీయ ప్రమాణాలతో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా జమ్మికుంటలో ఏర్పాటు చేసిందే న్యూ మిలీనియం ప్లే స్కూల్ అని న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి సీబిఎస్ఈ సిలబస్‌తో పాటు ఐఐటి సిలబస్‌తో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా న్యూ మిలీనియం స్కూల్స్ విద్యాబోధన అందిస్తున్నాయని ఆయన తెలిపారు. అహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు మానసిక ఒత్తిడి లేకుండా ఉత్సాహంతో పాఠశాలకు వచ్చే విధంగా పాఠశాలలో సకల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బృందం ప్రశాంతమైన వాతావరణంలో పాఠశాల దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం అన్ని రకాల సదుపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తున్నట్లు న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని మొట్టమొదటి ప్లే స్కూల్ ఇదేనని ఇప్పటి వరకు పిల్లలకు చక్కటి విద్యా బోధనలతో పాటు క్రమశిక్షణ ఆటపాటలతో కూడిన విద్య ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి నెల పిల్లలకు కలర్స్ పై అవగాహన కల్పిస్తూ కలర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం న్యూ మిలీనియం ప్లే స్కూల్ ప్రత్యేకత అని ఆయన అన్నారు. అంతేకాకుండా 2023, 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో న్యూ మిలినియం హైస్కూల్ విజయ దుందుభి మోగించిందని నలుగురు విద్యార్థులు 10 జిపిఎస్ సాధించి న్యూ మిలినియం హై స్కూల్ సత్తాచాటారని ఆయన అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా మా పాఠశాల విద్యాబోధన ఉంటుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి బోధన అందిస్తూ రుచికరమైన భోజనంతో హస్టల్ వసతి కలదని ఆయన అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం మా సిబ్బంది ప్రత్యేకత అని ఆయన అన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం అలాగే అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరు వేరు హస్టల్ సౌకర్యం ఉంటుందని, ఆడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కరీంనగర్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్



చొప్పదండి ప్రభాతవార్త: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు చొప్పదండి మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ అనుమండ్ల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను పోస్టాఫీస్‌లో ప్రమాదబీమా పథకాన్ని తీసుకోవడంతో అతడి కుటుంబానికి బీమా క్రింద పది లక్షలు రూపాయలు మంజూరు అయ్యాయి. దీనికి సంబందించిన చెక్కును గురువారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 399 రూపాయల బీమా తీసుకుంటే ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబానికి పది లక్షల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 31 వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతి పోస్టాఫీస్‌లో ఈ భీమా చూసుకోవచ్చని అన్నారు. ఎంపిపి మాట్లాడుతూ బీమా ప్రతి కుటుంబంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని మరణించిన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఐపిపిబి చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ తొర్తి రాజేష్, చొప్పదండి సబ్ పోస్టుమాస్టర్ అంజయ్య, మెయిల్ ఓవర్సీస్‌మల్లేశం, శేఖర్, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేనివిధంగా వేజ్‌బోర్డు ఒప్పందాన్ని బొగ్గు పరిశ్రమలో చేయించాం

- మెరుగైన వేజ్‌బోర్డు ఒప్పందంపై దుష్ప్రచారం చేస్తున్న సంఘాలకు బుద్ధి చెప్పండి
- దీని కన్నా మెరుగైన ఒప్పందం ఏదో విమర్శలు చేస్తున్న వారు చెప్పాలి
- రియాజ్ ఒప్పందంపై సంతకం చేసి సిగ్గులేకుండా మాట్లాడటం విడ్డూరం
- విలేకరుల సమావేశంలో జాతీయ కార్మిక సంఘాల నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త: దేశంలో మరేతర ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా బొగ్గు పరిశ్రమలో వేజ్‌బోర్డు ఒప్పందాన్ని చేయించామని జాతీయ కార్మిక సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, తుమ్మల రాజారెడ్డి, యాదగిరి సత్తయ్యలు అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 11వ వేజ్‌బోర్డు ఒప్పందం చారిత్రాత్మకమైందని అన్నారు. వేజ్‌బోర్డు గురించి తెలియని వారు, తెలిసినా తప్పుదోవ పట్టించే వారు, వేజ్‌బోర్డులో లేని వారు, ఉన్న తమ పబ్బం గడుపుకోవటం కోసం కార్మికులను తప్పుదోవ పటిస్తూ, దుష్ప్రచారం చేస్తూ అవాకులు చెవాకులు పలుకుతూ జాతీయ సంఘాలను విమర్శించడం సరైంది కాదని అన్నారు. ఈ నెల 20న కోల్ కత్తాలో జరిగిన వేజ్‌బోర్డు ఒప్పందం ఎంతో మెరుగైందని, బొగ్గు గని కార్మికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో 10 సంవత్సరాల కాల పరిమితి ఉండి 12 నుంచి 15శాతం వేతనాల పెరుగుదల ఉంటే, బొగ్గు పరిశ్రమల్లో 5 సంవత్సరాల కాలవరిమితికి ఒప్పించి 19శాతం వేతన పెరుగుదలతోపాటు 25శాతం అలవెన్సులపై పెంచి ఒప్పందం చేస్తే, ఈ వేజ్‌బోర్డు ఒప్పందం సరిగా లేదని, కార్మికులకు నష్టం అని అవగాహన లేని టిబిజికెఎస్ యూనియన్, విమర్శలు చేయడం సరైంది కాదని వారు మండిపడ్డారు. జెబిసిసిఐ ఒప్పందాలను అమలు చేయించని టిబిజికెఎస్ యూనియన్ కార్మికులకు నష్టం చేస్తూ, జాతీయ కార్మిక సంఘాలను విమర్శించే అర్హత లేదని అన్నారు. ఈ ఒప్పందంపై సంతకం చేసిన హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ జాతీయ కార్మిక సంఘాలపై విమర్శలు చేయడం సిగ్గుండాలని వారు విమర్శించారు. ఈ వేజ్‌బోర్డులో కాంట్రాక్టు కార్మికుల గురించరి మాట్లాడలేదని, వేజ్‌బోర్డులో ఏం జరిగిందో తెలియని వారు, ఒప్పందంలో ఏముందో చూడని వారు, చదవని వారు జాతీయ కార్మిక సంఘాలను విమర్శిస్తూ, కాంట్రాక్టు కార్మికులను తప్పుదోవ పట్టించడమేనని వారు విమర్శించారు. ఇకనైనా వేజ్‌బోర్డు ఒప్పందంపై, జాతీయ కార్మిక సంఘాలపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇంతకన్నా మెరుగైన ఒప్పందం దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో ఉందో ఒప్పందపై విమర్శించే నాయకులు నిరూపించాలని, లేకుంటే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో జాతీయ కార్మిక సంఘాల నాయకులు కొరిమి రాజ్‌కుమార్, మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, మెండే శ్రీనివాస్, రాజమొగిలి, శివరాంరెడ్డి, ధర్మపురి, నదానందం, హరిణ్, రవీందర్, కోటయ్య తదితరులున్నారు.

తండ్రి పీజీ సీటుకోసం కూతురు యూజీ సీటుకోసం

- న్యాయశాస్త్ర ప్రవేశ పరీక్షకు హాజరైన వైనం

మంథని - ప్రభాతవార్త: న్యాయశాస్త్ర ప్రవేశపరీక్షకోసం తండ్రి, కూతురు ఒకే పరీక్షకే ఒందంలో గురువారం పరీక్ష రాయటానికి హాజరుకావటం యాదృచ్ఛికం అయిన తండ్రి కూతుళ్లు ప్రవేశ పరీక్ష రాయటం పలువురిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెలితే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ న్యాయశాస్త్రంలో ఎల్ఎల్‌బి పూర్తి చేసుకుని ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్ష రాయగా అదేవిధంగా అతని కూతురు ఇనుముల ఉమా మహేశ్వరి ఎల్ఎల్‌బి ప్రవేశపరీక్ష రాయగా వీరి ఇద్దరికి ఉమ్మడి జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఒకే కళాశాలలో పరీక్ష కేంద్రం రావటంతో ఇద్దరు కలిసి పరీక్షకేంద్రానికి వెళ్లి పరీక్ష రాశారు. కాగా తండ్రి కూతుళ్లు ఇద్దరు న్యాయశాస్త్రంలో ప్రవేశం కోసం ఒకే కేంద్రంలో పరీక్ష రాయటం పట్ల పలువురు అభినందించారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- ఆటలలో గెలుపు ఓటములు సహజం - ఓడిపోయిన వారు పొంగిపోవద్దు
- కఠోర శిక్షణ చేసి మళ్లీ విజయం సాధించాలి - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జిల్లాస్థాయి సిఎం కప్-2023 ముగింపు పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కప్ పోటీల్లో 1200 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని,177 మంది ఎంపిక కావడం జరిగిందని అన్నారు.రాష్ట్ర స్థాయి క్రీడలు హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ప్రారంభం కానున్నాయన్నారు.రాష్ట్రస్థాయిలో క్రీడాకారులతో పోటీలో జగిత్యాల గెలుపుకు కృషి చేయాలని,వ్యూహాలు,అమలు చేయాలని,ఆ భాద్యత అధికారులు,పిఈటిలు తీసుకోవాలని అవసరమైన వసతులు కల్పించాలని సూచన చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రామాన క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జగిత్యాల పట్టణంలో 15 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు,ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో ఇండోర్ స్టేడియం కోసం రూ.35 లక్షలు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు.ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల అత్యాధునిక రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల పోలీస్,సరైన రన్నింగ్ ట్రాక్ లేక ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మినీ స్టేడియంలో ఎంపి దామోదర్ చొరవతో రూ.5 లక్షలతో పెవిలియన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో విద్య,వైద్యం, వ్యవసాయం, క్రీడలు అభివృద్ధి చెందుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంద మకరంద్,డిసిఎమ్ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు,కమిషనర్ డా.నరేష్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,ఎంపిపి సాయిరెడ్డి,జిల్లా అధికారులు సాయిబాబా, రాజ్‌కుమార్, కౌన్సిలర్‌లు కుసరి అనిల్,బోడ్ల జగదీష్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, వాల్లేపు మొగిలి, బిక్షపతి, సురేంధర్‌నాయక్, ఎంపిటిసి దమ్మ సురేంధర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ముఖీద్,సిఐ రాంచందర్‌రావు, డిఈ రాజేశ్వర్, మెప్మా,ఏఓ శ్రీనివాస్‌గౌడ్, గంగరాజం, గంగారెడ్డి, అహమ్మద్, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోళ్లు

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, మే25 ప్రభాతవార్త :

ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల ద్వారా నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకే వరిధాన్యం కొనుగోలు చేస్తున్నామని తూకంలో ఎలాంటి అవకతవకలకుతావులేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా మండలంలోని శివాజీనగర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామంను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా సీడీపీ నిధుల ద్వారా రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా కమ్యునిటి హాల్

భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ ద్వారా ఐదు లక్షలతో చేపట్టిన ఎస్సీ కమ్యునిటి హాల్ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. శివాజీనగర్ గ్రామస్తుల కోరిక మేరకు అక్కెపల్లి గూడెం నుంచి శివాజీ నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకొరకు రూ.3కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, నామాల బుచ్చయ్య, తాటికొండ వెంకటేశ్, తిప్పారపు రమ్య, బీర్రు మధు, సర్పంచ్‌లు శివరాత్రి కొమురయ్య, గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, మే25 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి నియోజకవర్గం లోని కార్యకర్తలు కృషిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని చాగల్లు గ్రామానికిచెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజశేఖర్ గురువారం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఇందిర హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసర దిలీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మహిళ మండల

అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, రడపాక రాజ్‌కుమార్, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, ప్రశాంతి పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు మక్కలకు మద్దతు ధర పొందాలి

పాలకుర్తి, మే25 ప్రభాతవార్త :

మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు మక్కలకు మద్దతు ధర పొందాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో టీఎస్ మార్క్‌ఫెడ్ (ఓడీసీ ఎమ్మెస్) ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కొనుగోలు సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ ఒక్కంటికి రూ.1962 చొప్పున పొందవచ్చునన్నారు. రైతులు జనగామ వరంగల్ మార్కెట్‌కోసం వెళ్లి ఇబ్బంది పడకుండా రైతులకు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఇక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. పరిసర ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు, మార్క్‌ఫెడ్ అధికారి మధుబాబు, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, ఏఈవో శ్రావణి, పులిప్రభాకర్, వెంకన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస్, రవీందర్ పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఛలో మహానాడును విజయవంతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, మే25 ప్రభాతవార్త :

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తెలుగు వారి కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలోని రాజమహేంద్ర వరంలో ఈనెల 27, 28న జరిగే మహానాడుకు తెలుగు ప్రజలు తరలిరావాలని టీడీపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు దేశంలో అనేకచోట్ల జరుగుతు న్నాయని తెలిపారు. విదేశాలలో కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని, అమెరికాలోకూడా ఈనెల 28న తెలుగు హెరిటేజ్ డే అని అక్కడ మేయర్ ప్రకటించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అంటే అది తెలుగు వారికి దక్కిన గౌరవం

అన్నారు. ఉభయ రాష్ట్రాల ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు రాజమహేంద్రవరంలో జరిగే మహానాడులో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రభాకర్ కోరారు.

ధాన్యం తరలించడంలేదని రైతుల నిరసన

పాలకుర్తి, మే25 ప్రభాతవార్త :

గత రెండునెలలుగా కాంటాలను వేసి వడ్లను తరలించడం లేదని గురువారం మండలంలోని విస్నూరు గ్రామ రైతులు రోడ్డుపై వడ్లబస్తాలను కాల్చి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అకాల వర్షంతో వడ్లు తడుస్తాయని కాంటాలు వేసినా కూడా లాభం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంటాలు వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

- స్పందించిన మంత్రి.. ధాన్యం తరలింపు ఆదేశాలు..:

మండలంలోని విస్నూర్ గ్రామంలో రైతులు నిరసన వ్యక్తం చేసి వడ్లబస్తాలను కాల్చడంతో వెంటనే స్పందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా పెట్టిన వడ్లబస్తాలను మిల్లుకు తరలించాలని ఆదేశించారు. వెంటనే తహసీల్దార్ పాల్‌సింగ్, సీఐ విశ్వేశ్వర్‌లు జోక్యం చేసుకుని మిల్లర్ల యజమాన్యంతో మాట్లాడి వెంటనే రెండులారీలను తెప్పించి విస్నూరు గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో దగ్గర ఉండి లారీ లోడ్‌లను తరలించారు.

మట్టి తరలిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రామప్పకుంట నుంచి అక్రమంగా మట్టిని తరలి స్తున్నా అధికారులు స్పందిం చడం లేదని జనగామ మండలం చీటకోడూరు గ్రామానికిచెందిన యువకులు నిరసనకు దిగారు. గత 15రోజులుగా కుంటలోని మట్టి యధేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ రామప్పకుంటలో ఇటాచ్చి, ట్రాక్టర్ల ముందు నిరసనకు దిగారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ గత వారం క్రితం జనగామ తహసీల్దార్ పర్యవేక్షించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినా దొంగ చాటుగా మట్టిని తరలిస్తున్నాడని, జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై విచాణ జరిపి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టరన కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

గాలివానతో రేకులషెడ్ నేలమట్టం

రఘునాథపల్లి, మే25 ప్రభాతవార్త

రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామపరిధిలో పీఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీలో మంగళవారం సాయంత్రం వీచిన గాలివాన బీభత్సం, వడగళ్ల వర్షానికి రేకుల షెడ్డు నేలమట్టమైంది. ఈసందర్భంగా పీఎంఆర్ రైస్ మిల్లులోని ధాన్యం నిల్వ చేసేందుకు నిర్మించిన రేకుల షెడ్‌నేలమట్టం కావడంతో మిల్లు యజమాని పెండ్లి దిలీప్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు రూ.4లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆరినతకంగా ఆదుకోవాలని తెలిపారు.

ఛలో కొత్తగూడెం ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి
తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై, అలాగే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజా గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని, కేంద్ర ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని, విభజన హామీల్లో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్, జిల్లాకో గిరిజన యూనివర్శిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్‌కు సంబంధించి తప్పుల తడకలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దళిత బంధు అర్హులకు ఇవ్వాలని, పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని తదితర అంశాలపై ప్రజా గర్జన సభలో ప్రజలకు వివరించి, ప్రజలను సమీకరించి పోరాటాల వైపు తీసుకు వచ్చి రానున్న కాలంలో పోరాటాలు ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి ఉదయ్, బండారు సదానందం, మాచర్ల అంజి, శంకర్, కల్లెపల్లి శంకర్, పూసాల రమేష్ తదితరులున్నారు.

ఐఎన్‌టియుసి చొరవతోనే అలవెన్సులలో 25శాతం పెరుగుదల

- యూనియన్ సెక్రటరీ జనరల్,
వేజ్‌బోర్డు మెంబర్ జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి చొరవతోనే 11వ వేజ్‌బోర్డులో 25శాతం అలవెన్సులలో పెరుగుదల సాధించామని యూనియన్ సెక్రటరీ జనరల్, వేజ్‌బోర్డు మెంబర్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిలో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 3లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు వేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడి మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడటంలో ఐఎన్‌టియుసి చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. ముఖ్యంగా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి.సంజీవ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించడం వల్ల దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో లేని విధంగా బొగ్గు సంస్థల్లో 19శాతం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ లబించిందని అన్నారు. అదేకాకుండా రిటైర్డు ఉద్యోగుల పెన్షన్, కాంట్రాక్టు కార్మికుల హైపవర్ కమిటీ వేతనాల గురించి మాట్లాడగా, స్టాండర్ డైజేషన్ కమిటీలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కార్మికులకు అందే అండర్ గ్రౌండ్ అలవెన్స్, ఎల్‌టిసి తదితర అనేక అలవెన్సులపై 25శాతం పెంపుదల సాధ్యమైందనీ, మరీ ముఖ్యంగా కార్మికులకు 5 రోజుల పితృత్వ సెలవులు లభించాయని తెలిపారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు జనగామ రాజేశం, ధర్మపురి, వడ్డెపల్లి దాస్, రాజేందర్, పోచయ్య, సమ్మయ్య యాదవ్, జగన్, సాగర్, శ్రీనివాస్, రమేష్, రాజయ్య, మహేష్ బాబు, ఆంజనేయులు, గణపతి దామోదర్, అల్లావుద్దీన్, మహేష్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి జడ్పిటిసి బొద్దుల ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎర్రోజు రమేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ ఉపాధ్యక్షులు పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు వివరించి, సహాయం అందించాలని కోరగా ఆయన వెంటనే స్పందించారు. ఈ మేరకు బుధవారం స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు బీమోజు సురేందర్, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, విశ్వ బ్రాహ్మణ ఐక్య సంఘం గ్రామ అధ్యక్షులు పెద్దపల్లి అంజయ్య, కోశాధికారి మాణిక్య చారి, వెంకటేశ్వర్లు, సేవా దళం జిల్లా నాయకులు బింగి రాజు, కల్వల మల్లేష్ తదితరులున్నారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన యాదవ సంఘం నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గురువారం హైదరాబాద్‌లో తలపెట్టిన యాదవుల ధర్నా కార్యక్రమానికి గోదావరిఖని నుంచి అధిక సంఖ్యలో యాదవ సంఘం నాయకులు తరలి వెళ్లారు. పెద్దపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో రామగుండం నియోజక వర్గ యాదవ సంఘం ఇన్‌ఛార్జి గుంపుల ఓదెలు యాదవ్, రామగుండం కార్పొరేషన్ ప్రెసిడెంట్ పాతపల్లి రవి యాదవ్, కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయిని మల్లేష్ యాదవ్ తదితరులున్నారు.

గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్ష ఉచిత శిక్షణ కోసం

దరఖాస్తు గడువు మే 28 వరకు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు గడువు మే 28 వరకు పొడగించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ దరఖాస్తు గడువును ఈ నెల 28వ తేదీ వరకు పొడగించినట్లు, జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 28వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ, బిఈడి పరీక్షలో పొందిన మార్కులు, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక ఉంటుందని, పూర్తి వివరాలకు కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం ఫోన్ నెంబర్ 8078-2268686లో సంప్రదించాలని ఆయన తెలిపారు

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు సన్మానం

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా క్రీడాకారులను కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన వాలీబాల్ క్రీడాకారులు కోడూరి రాజశేఖర్ బొమ్మన వేణి సతీష్‌కుమార్,టెక్కం స్ట్రూనిక్ సుల్తాన్ సాగర్,సేవురి మహేష్‌లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి జూలపల్లి మండల రైతు సమితి కోఆర్డినేటర్ నాడెం మల్లారెడ్డి,కొమ్మ సతీష్,ఆవుల రాజు,ఆంజనేయులు మల్లేశం నగునూరి సంపత్,దేవసాని అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

సుందిళ్ల లక్ష్మినర్సింహ స్వామిని దర్శించుకున్న జిఎం దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సుందిళ్ల శ్రీ లక్ష్మినర్సింహ స్వామివారి ఆలయాన్ని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఇటీవల గ్రామంలో ప్రతిష్టించిన గ్రామ దేవతలను కూడా దర్శించుకొని, పూజలు చేశారు. అనంతరం జిఎం దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ దాసరి లక్ష్మి, నాయకులు దాసరి రాయలింగు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

అలుపెరగని పోరాట యోధుడు నల్లమల గిరి ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.

అలుపెరగని పోరాట యోధుడు నల్లమల్ల గిరి ప్రసాద్ అని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో నల్లమల గిరి ప్రసాద్ 26వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, కనకరాజ్, గిరి ప్రసాద్‌లు గిరి ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లమల గిరి ప్రసాద్ ఆశయ బాటలో పయనించి, పేద ప్రజల పక్షాన నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, మాటేటి శంకర్, టి.రమేష్ కుమార్, పడాల కనకరాజ్, చిలుమల రాజయ్య, తాళ్లపల్లి సురేందర్, ఆకునూరి శంకరయ్య, లక్ష్మినారాయణ, రాజేశ్వర్ రావు, కొండ్ర రాజయ్య తదితరులున్నారు.

జర్నలిస్టు శంకర్ మరణం బాధాకరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎలిగేటి శంకర్ మరణం బాధాకరమని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిజాన్నే వృత్తిగా భావించి, నిజాలను నిర్భయంగా రాసేవాడని, దాదాపు మూడు దశాబ్దాలుగా పాత్రికేయుడిగా నిబద్ధతతో పని చేశాడని తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న శంకర్ ఆకస్మికంగా చనిపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన అంత్యక్రియలలో పాల్గొన్న చిన్నానాటి మిత్రులు కన్నీటి పర్యంతమయ్యారు. అంతిమయాత్రలో చిన్న నాటి మిత్రులు వాసంపల్లి ఆనంద్‌బాబు, కోండ్ర వెంకటస్వామి, సత్యం, పల్లె రాజమల్లు తదితరులు పాల్గొని జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కనకరాజ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఏఎంసి చైర్మన్ పదవీకాలం పొడగింపు

తంగళపల్లి, ప్రభాతార్త :

పాఠశాల కమిటీల పదవి కాలం ఈ నెల 31వరకు ముగియనుండగా నవంబర్ 31 వరకు పొడగిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ మనబడి కార్యక్రమాన్ని వేల కోట్లతో పాఠశాలలను అత్యాధునిక హంగులు, రంగులతో నిర్మిస్తూ ఉంది. పాఠశాల యాజమాన్య కమిటీల పర్యవేక్షణలో నిర్మాణ పనులు చకచకా నాణ్యతతో నడుస్తున్నాయి. ఈ మేరకు ఎస్ఎంసి చైర్మన్ పదవీకాలం పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా తంగళపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌గా కందుకూరి రామాగౌడ్ కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మంత్రి కేటిఆర్‌లకు, ఎస్ఎంసి కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో పోతురాజు సహిత శ్రీపెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ముదిరాజ్ కులస్తులంగా పిల్లా పాపలు కుటుంబ సభ్యులతో గుండి వద్దకు తరళివచ్చారు. కుల పెద్దలు, పూజారుల సమక్షంలో ప్రతిష్టాపన వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఇలాంటి ఆచార సంప్రదాయాలను భలోపేతం చేసుకోవాలన్నారు. దీంతో ఆయా కులస్తుల ఐక్యమత్యానికి నిదర్శనమన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి, రైతుబందు మండల సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ జడ్పిటిసి మాజీ ఎంపిపిలు రాంరెడ్డి, అశోక్, పరకాల రాజన్న, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, ఆలయ కమిటీ బాధ్యులు మెడబోయిన కుమారస్వామి, దాసరి అశోక్, చౌదబోయిన రాజు, చెన్నమల్లు, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాల జాప్యంపై రోడ్డెక్కిన రైతన్నల ఆందోళన

చెన్నారావుపేట,మే 25, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతన్నలు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. స్థానిక ముగ్ధంపురం సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున నిల్వలు పేరుకుపోయాయి. రోజులు గడుస్తున్న రైతులు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. కాంటా అయిన ధాన్యం మిల్లర్లకు తరళించక మరికొన్ని కాంటా వేసేందుకు గోనె సంచులు లేక రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రోజుల కొద్ది నిరీక్షణ మరో వైపు వాతావరణంలో వస్తున్న అకస్మాత్తు వర్షాలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై విసిగి వేసారిన రైతులు ఉదయమే ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా

రాస్తారోకో నిర్వహించారు. అధికారుల తీరును నిరసిస్తూ వారు నినాదాలు ఇచ్చారు.

ఎమ్మెల్యే హామితో ఆందోళన విరమణ..

కాగా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దారి గుండా వెళుతున్న ఎమ్మెల్యే ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకున్నారు. దీంతో రైతులు తమ బాదలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వాహనాలు రానిపక్షంలో రైతులే ప్రైవేటు వాహనాలు సమకూర్చుకొని ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఇందుకు వాహన ఖర్చులు సైతం అందిస్తామన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. అక్కడికి చేరుకున్న ఎస్ఐ నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ ఇస్లావత్ గోపి, బిజెపి పార్టీ నాయకులు మంద కార్తిక్‌గౌడ్, ఇస్లావత్ రఘుపతి, నూనె కుమారస్వామి, ఇస్లావత్ రాములు, సురేష్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సఖి సేవలపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

సఖీ కేంద్ర నిర్వాహకులు అందిస్తున్న సేవలపై గురువారం మండలంలోని జీడి గడ్డతండా, కాల్ నాయక్ తండా గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సదస్సులో నిర్వాహకులు పలు విషయాలపైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందుకు సంబందించిన కరపత్రాలు వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోషల్ కౌన్సిలర్లు, నిర్మల దేవి, సుధ మాట్లాడుతూ బాల బాలికలు, యువతుల మహిళల హక్కులపై సఖీ అండగా నిలుస్తుందన్నారు. వారికి రక్షణ , బాల్య వివాహాల నిషేదంపై పోరాడుతామన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం సమాజంలో ఎదురవుతున్న లైంగిక వేదింపులు దురాచారాలు, మహిళల అక్రమ రవాణా వంటి వాటిని అరికట్టాలన్నారు. ఇందుకోసం 181,1098. 100, 0870-2935014 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు కుంద, సునిత, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

మండలంలోని శంకరంతండా గ్రామంలో బాదిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు భూక్య మోహన్ తండ్రి భూక్య సార్య అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, గ్రామ సర్పంచ్ భద్రునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, మైబుసింగ్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

జడ్పీ నిధుల నుండి బోరు మంజూరు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మంత్రి కేటిఆర్ సహకారంతో జడ్పీ నిధుల నుండి లక్ష రూపాయలతో బోరును మంజూరు చేసి బోరు వేయుటకు పూర్మాని మంజుల లింగారెడ్డిలు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు బోరును వేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తులు జడ్పిటిసి మంజూల లింగారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

జడ్పిటిసి మంజుల ఔదార్యం

- ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన గట్టు బాల్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబానికి జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డిలు 5000 రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద బాల్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారుల హవా

చందుర్తి, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారులే రాజ్యమేలుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత, మ్యాచర్ నిబంధనలతో కొనుగోళ్లు వేగవంతం కాకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఇదే వ్యవహారం కొనసాగుతుంది. ప్రభుత్వం క్వింటాల్‌కు మద్దతు ధర 2060 చెల్లిస్తుండగా నిబంధనలు కఠినతరం కావడంతో ప్రైవేటు వ్యాపారులకు క్వింటాల్‌కు 1800 చొప్పున విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేసి లారీల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారుల కొనుగోళ్లతో రైతులు నిలువునా మోసపోతున్నారు.

డాక్టర్ శివప్రసాద్ సంవత్సరికంలో పాల్గొన్న రాష్ట్రఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
హైదరాబాద్‌లోని రామంత పూర్‌లో డాక్టర్.శివప్రసాద్‌రావు సంవత్సరికానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శివప్రసాద్‌రావు ఒక మారుమూల పల్లెటూరి గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి డాక్టర్ పట్టా పొందారు.హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా సేవలు అందించి,ప్రజల మన్ననులు పొందారు.హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా సేవలు అందించి,ప్రజల గ్రామీణ ప్రాంతాల్లో ధర్మపురి వెల్గటూర్ తదితర ప్రాంతాల్లో డాక్టర్‌గా చాలా సేవలు అందించిన ఒక మంచి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వారితో పాటు సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే

పాపారావు, జగిత్యాల మున్సిపల్ తదితరులు ఉన్నారు.
మాజీ కౌన్సిలర్ కైరి భూమాగౌడ్

ఓగులాపూర్ 9వ వార్డు సభ్యుడు శేఖర్ మృతి

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు కొండ శేఖర్ (48) గురువారం మృతి చెందారు. మూడు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురికాగా ఆయనను జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కాగా గురువారం తెల్లవారుజామున శేఖర్ చికిత్స పొందుతూనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అయితే శేఖర్ వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు అంటున్నారు. ఇదిలా ఉండగా శేఖర్ మృతి పట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశంతో పాటు వార్డు సభ్యులు నివాళులు అర్పించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ లు, ఓబులాపూర్ లోని శేఖర్ ఇంటి వద్దకు వెళ్ళి ప్రగాఢ సంతాపం తెలిపారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

-గంగాధర సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అబిలాష్

గంగాధర ప్రభాతవార్త:
గంగాధర మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ షాపు యజమానులను రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు మండల కేంద్రంలో లైసెన్స్ కలిగియుండి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు అందజేయాలని నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ అధికారులు సూచించిన నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని దళారుల మాటలు నమ్మి నకిలి పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులను మోసం చేసి నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కోట శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో కుమ్మక్కైరైతులను దోపిడీ చేస్తున్న ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం

పెద్దపల్లి, ప్రభాతవార్త.
రైస్ మిల్లర్లతో ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, కొత్తపల్లి ఐకెపి సెంటర్‌ను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు గురువారం సందర్శించి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం అమ్మకానికి ఐకెపి మార్కెట్ యార్డ్‌లకు తీసుకొని వస్తే 30 రోజులు అయినా ధాన్యం సరిగ్గా కొనుగోలు చేయడం లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కిలోల 700 గ్రాములు ఉండగా, ఒక బస్తాకు 42, 43 కిలోలు తూకం పెడుతూ కూడా రైస్ మిల్లులకు ధాన్యం వెళ్లాక 2 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని అన్నారు. తద్వారా ఒక రైతు క్వింటాల్‌కు 7 నుంచి 10 కిలోల వరకు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలను పట్టించుకోకుండా అధిక స్థాయిలో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు తమ ధాన్యం తూకం వేసినా కూడా ఇప్పటి వరకు ట్రక్ షీట్లు ఇవ్వడం లేదంటూ చెప్పడంతో స్థానిక డిఎస్ఓకు ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించి, ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు ట్రక్ షీట్స్ ఇచ్చేలా చూడాలని అన్నారు. లేకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:
మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ప్రదాన ఆలయానికి చొప్పదండి పట్టణానికి చెందిన తెలంగాణ ట్రాన్స్‌కో లైన్‌మెన్ బండారి మల్లయ్య లక్ష్మి దంపతులు ఆలయ ట్రస్టు సభ్యులకు 51,116/- రూపాయలను విరాళంగా అందజేశారు. అలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని సాయిబాబా ఆలయ ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, తదితరులు పాల్గోన్నారు.

తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తామని ఏరియా జిఎం ఎ.మనోహర్ అన్నారు. వేడుకల ఏర్పాట్లపై గురువారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన వేడుకలు నిర్వహించే డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాట్లు ఘనంగా చేయాలని, జిఎం కార్యాలయం, గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద జాతీయ జెండాదను ఎగురవేయడం, మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో పండగ వాతావరణం కనపడాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఉత్తమ గృహాల ఎంపికను కోరుకునే వారు వారి పేర్లను పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఇవ్వాలని, ఉత్తమ గృహాల ఎంపిక కమిటీ సభ్యులు ఇండ్లను పరిశీలిస్తారని తెలిపారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి

భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంఆర్ఎస్ సూపరింటెండెంట్ మాధవ రావు, అధికారులు చంద్రశేఖర్, జె.సునీత, వెంకట మోహన్, శ్రీరంగారెడ్డి, పివి.రమణ, సురేష్‌బాబు, రాంరెడ్డి, ప్రతాపగిరి రాజు, మండల శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులున్నారు.

రాష్ట్ర టీఎన్జీవో నాయకులకు రాజన్న ప్రసాదం

వేములవాడ, ప్రభాతవార్త :
రాష్ట్ర టీఎన్జీవో నాయకులకు రాజన్న ఆలయ పిఆర్‌వో చంద్రశేఖర్ స్వామివారి ప్రసాదం అందజేశారు. కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు నియామకమై మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా మరియు కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శిలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దారం శ్రీనివాస్, సంగెం లక్ష్మణ్‌రావులకు రాజన్న కండువా కప్పి లడ్డూ ప్రసాదాన్ని పిఆర్‌వో చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని స్వామివారి దర్శనార్థం ఆహ్వానించారు.

గొర్ల కాపరుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని గొర్ల కాపరుల సహకార సంఘం నూతన కమిటిని ఎన్నికల అధికారి నేతృత్వంలో నియమించారు. అద్యక్షులుగా గుంటి మల్లయ్య, ఉపాద్యాక్షులుగా కచ్చు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏముండ్ల అనిల్, క్యాషియర్‌గా గొస్కుల కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా నిట్టు శ్రీనివాస్, మహిళా డైరెక్టర్లుగా బైర అరుణ కనుకయ్య, కచ్చు కవిత బీరయ్య, గౌరవ సలహాదారులుగా కచ్చు రాజమల్లు, బైర వీరేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యాదాద్రీషుని సేవలో ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి

-శ్రీస్వామి వారికి బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షలు విరాళం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన ప్రాంగణానికి చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి శ్రీస్వామి వారికి బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షల

విరాళాన్ని డీడీ రూపంలో దేవస్థాన అధికారులు, సూపరింటెండెంట్ ఉడెపు రాజు, నరేష్‌లకు అందజేశారు.

మృతుల కుటుంబానికి పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లపు యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, గంధమల్ల గ్రామానికి చెందిన కరకపట్ల చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని గురువారం పడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల శ్రీనివాస్, బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్‌యాదవ్, బూత అధ్యక్షుడు తాటికొండ నరసింహులు, కానుగంటి భాస్కర్‌యాదవ్, ఒరిగి మహేందర్, కనకరాజు, కొత్త నరేష్, చికోటి కృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బూత్ అధ్యక్షుడు ఆలేటి రాందాస్, బచ్చలి గోపి, నాగాయపల్లి శంకరయ్య,

బోళ్ళ జాంగిర్, గడిపిన నరసింహులు, స్థాపకిష్టయ్య, బోళ్ళ పాండు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ నాగారం మహేందర్ కోరారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కంటి సమస్యలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమేష్‌నాయక్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశావర్కర్‌లు మంగ, భాగ్యలక్ష్మి, వనజ, సంతోష, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల గోడౌన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్ గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ అధికారి పద్మావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. ఎరువుల శాంపిల్స్‌ను తీసి టెస్టింగ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారి దుర్గేశ్వరి పాల్గొన్నారు.

సిఎం కప్‌కి ఎంపికైన క్రీడాకారులు

మోత్కూరు ప్రభాతవార్త:

జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం కప్ క్రీడాపోటీలలో సెక్రెర్డ్ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు 22, 23, 24 తేదీలలో జరిగిన పోటీలకు ఎండి.ఆయుష కబడ్డీ, బి.అభినయ ఫూట్‌బాల్‌లో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య, పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు. వీరు ఈనెల 28,29,30 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలలో పాల్గొంటారని పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు.

మృతుని కుటుంబానికి నార్ముల్ మదర్ డెయిరి ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని పాముకుంట పాల సొసైటీకి చెందిన సొసైటీ డైరెక్టర్ పొన్నెబోయిన జహంగీర్ 4 రోజుల క్రితం బైక్‌పై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా గురువారం నార్ముల్ మదర్ డెయిర్ నుండి రూ.5వేలు, సొసైటీ నుండి రూ.5వేలు, మొత్తం రూ.10వేలు, స్థానిక డెయిరి మేనేజర్ అంబాల రవీందర్, సొసైటీ చైర్మన్ రాపోలు అంజిరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిగుళ్ల రాములు, గడ్డం కుమార్, గుంటి స్వామి, గొడుగు కర్ణాకర్, చిగుళ్ల బాలయ్య, రాపోలు వసంత, గొడుగు చంద్రమ్మ, నీలం అశోక్, డెయిరి సూపర్‌వైజర్ డి.రాములు, రమేష్, యాకుబ్, పాడి రైతులు పాల్గొన్నారు.

పిల్లలకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేత

అర్వపల్లి 25 ప్రభాతవార్త

జాజిరెడ్డిగూడెం సిఎస్ఐ చర్చిలో పిల్లలకు ఆటల పోటీలు క్రమశిక్షణతో 14 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు అనంతరం పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మెన్ డా.గొల్లబోయిన అంబేద్కర్ తల్లి పుష్పలత జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వినీల్‌జాయ్, జ్యోత్స్న, రెంటాల కరుణకుమార్, టీచర్లు శీల, నరేష్, సైదులు, సౌందర్య, యేసు మని, లక్ష్మి, వెంకటమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అర్వపల్లి 25 ప్రభాతవార్త

అర్వపల్లిలోని చైతన్యభారతి పాఠశాలలో 1999-2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సోమయ్య, చంద్రశేఖర్, రంగయ్య, శ్రీనివాస్, యాదగిరి, ఏ.శ్రీనివాస్, రాంమూర్తి, పూర్వ విద్యార్థులు సరిత, సైదులు, బి.సైదులు, స్వాతి, రవళి, మల్లేష్, వెంకన్న, షరీఫ్, రాధిక, అంజి, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ యోగ శిరిడి సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం

అర్వపల్లి 25 ప్రభాతవార్త

అర్వపల్లిలోని శ్రీ యోగ శిరిడి సాయిబాబా మందిరంలో పర్సాయపల్లి గ్రామానికి చెందిన కొప్పుల భరత్‌రెడ్డి-ప్రభావతి దంపతులు గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయిరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నూతనకల్ 25 ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో చోటు చేసుకుంది. రైతు చలిగంటి మల్లయ్య తన వ్యవసాయ పొలంలో రోజువారిగా మేపుతుండగా ఎద్దుకు కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.80,000 విలువ చేసే కాడి ఎద్దు మృతి చెందడంతో రైతు బోరున విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఇటుక బట్టి కార్మికులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు..

-కార్మికులకు పండ్లు పంపిణీ చేసిన ఏఎస్పి శ్రీనివాస్‌రెడ్డి

కోనరావుపేట,ప్రభాతవార్త

ఇటుక బట్టిల్లో పని చేస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామశివారులో గల ఇటుక బట్టి కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి కుటుంబంతో సహా ఇటుక బట్టిలకు వచ్చి, కార్మికులుగా పని చేస్తున్న వారికి సకల సౌకార్యాలు కల్పించడం బట్టి యాజమానులదే అన్నారు. వారితో పాటు పిల్లలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో వారి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల పిల్లలకు పనిచోట విద్యాభ్యాసం సాగేలా

చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఇటుక బట్టి కార్మికులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట స్థానికులు,కానిస్టేబుళ్లు ఉన్నారు.

బిసిల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్పవ్యక్తి ఎన్టీరామారావు

మంథని - ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలోని బిసిల ఆత్మగౌరవాన్ని పెంచిన మహానీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు అని అలాంటి మహానీయుని విగ్రహాన్ని మంథనిలో అవిష్కరించుకోవటం ఎంతో సంతోషకరమని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని బొక్కలవాగు బ్రిడ్జిపై పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ టి రామారావు విగ్రహాన్ని ఆయన అవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే చరిత్ర సృష్టించిన మహానాయకుడు ఎన్టీరామారావు అని కేవలం పార్టీపెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన చరిత్ర దేశంలో ఎవరికి లేదన్నారు. ఎన్టీరామారావు తరువాత అంతటి గొప్పనాయకుడు తెలంగాణ సాధించిన వ్యక్తి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప వ్యక్తి విగ్రహాని న్ను తమ తల్లిపేరుతో ఉన్న ట్రస్టుద్వార ఏర్పాటు చేయటం అదృష్టంగా భావిస్తున్నాని ఆయన అన్నారు. ఎన్టీరామారావు ఎన్నో సంస్కరణలు చేశాడని పటేల్, పట్వారి వ్యవస్థను రూపుమాపి మండల

వ్యవస్థను తీసుకవచ్చిన వ్యక్తిఅన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎంతో మంది రాజకీయ నాయకులను తయారు చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తాను కూడ కొద్ది రోజులు తెలుగుదేశం పార్టీలో పనిచేశానని గుర్తు చేశారు. మహానీయుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మంథనిలో మరికొంత మంది మహానీయుల విగ్రహానలు ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మంథనిలో అనేక అద్భుతాలు సృష్టిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు హర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య, పెద్దపల్లి పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య, శీలం జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మీరాజం, కర్రు నాగయ్య, కిషన్‌నాయక్, మాదరవేన ఓదెలు, మెండె లక్ష్మి, బడుగు మహేశ్, సుశీలరెడ్డి, కంటిపూడి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేదిలేదు

- గోపాల్‌పూర్ కొనుగోలుకేంద్రం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీనితో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని వెంటనే నిల్వఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని4 డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోపాల్‌పూర్, చిన్నఒదాల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజులుదాటిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం పేరుకపోయి ఉండటంతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని తరుగు పేరుతో 2నుండి 3కిలోలు అదనంగా తూకం వేస్తున్నారని అదేవిధంగా తూకం వేసిన వాటికి రశీదు ఇవ్వటంలేదని వారు పేర్కొన్నారు. తూకం వేసిన తరువాత మిల్లర్ల వద్ద తరుగుపేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రైతులకు టార్పలిన్లు అందుబాటులో ఉంచటం లేదన్నారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండలస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలు చేపట్టుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు సెగ్గెం రాజేష్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్ కాచే, కిసాన్ సెల్ జిలా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నాగులు రాజయ్య, చంద్రు రాజమల్లు, నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, మోతుకు శేఖర్, రాజబాబు, ఎడ్ల రాజయ్య, మేడ రాజయ్య, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపులో జాప్యం చేయవద్దు

- కలెక్టర్‌ను కోరిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలోని వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని దీని విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మంథని మార్కెట్ యార్డును సందర్శించిన అనంతరం ఆయన అక్కడి నుండి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో ఫోన్‌లో మాట్లాడారు. గ్రామాల్లో లారీల కొరతతో ధాన్యం తరలింపు నిలిచిపోయిందని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తరలింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మిల్లర్ల వద్ద స్థలం లేనిపక్షంలో గోదాంలో నిల్వచేసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన భాద్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే కటకం

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండలకేంద్రానికి చెందిన మండ్ల లక్ష్మణ్ లావణ్య కూతురు పావని గురువారం జరిగిన వివాహ వేడుకల్లో మాజి ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర నాయకులు కటకం మృత్యుంజయం పాల్గొన్నారు. నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజి ఇంచార్జ్ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, పత్తి స్వామిరాజ్, వేశాల వెంకటి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండల పరిధిలోని జగదాంబ తండాలో గురువారం పోలీసులు గుడుంబ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లుగా ఎస్సై మహేష్ తెలిపారు. తండాలోని అజ్మీర అమీన మరియు కైకా ఇంట్లో నిషిద్ద గుడుంబా కాస్తుండగా వారి వద్ద నుండి 8లీటర్ల గుడుంబాను పట్టుకుని కేసు నమోదుచేసినట్లుగా ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైన గుడుంబా అమ్మినా, తయారుచేసిన చట్టపరమైన తప్పవని హెచ్చరించారు.

దళిత రత్న అవార్డును అందుకున్న సెగ్గెం రాజేశ్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకించిన దళిత రత్న అవార్డుకు నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా దళిత సామాజిక వర్గానికి సేవలు అందిస్తున్న సెగ్గెం రాజేశ్‌ను ఎంపిక చేయగా గురువారం మంథనిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటి వైస్ చైర్మన్ దుర్గం రాజేశ్, మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా అందుకోవలసి ఈ అవార్డును సెగ్గెం రాజేశ్ గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ తనకు దళితరత్న అవార్డు రావటానికి కృషిచేసిన ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు స్పూర్తితో దళిత సామాజిక వర్గానికి అహర్నిశలు మెరుగైన రీతిలో కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యుడు దుర్గం నర్సయ్య, జూడి రాకేశ్, దుర్గం సంతోష్, శేషగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలి

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గన్నేవరం మండల స్థాయి యువ ప్రతినిధుల సమావేశంలో ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు హాజరై పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పిటిసిలు మాడ్గుల రవీందర్‌రెడ్డి, తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప వెంకన్న, ఎంపీటీసీ న్యాత సుధాకర్, సర్పంచులు శ్రీనివాస్, నక్క మల్లయ్య, సంపత్, మల్లయ్య, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షులు బద్ధం తిరుపతిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు పెట్టవద్దు

మొదటి పేజి తరువాయి..

రైతుల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు వచ్చిన తరువాత అన్‌లోడింగ్ సమయంలో తరుగు పేరుతో కోతలు విధిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ధాన్యంలో కోతలు పెడితే సదరు రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మిల్లర్లకు సంబంధించిన వాహనాల అన్‌లోడింగ్ వెంటనే చేస్తూ రైతులకు సంబంధించిన వాహనాలలో మిల్లుకు వచ్చిన ధాన్యం అన్‌లోచేయడానికి ఇబ్బందులు పెడుతున్నారని కూడా రైతుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచాలి కానీ రైతులను ఇబ్బందులు పెట్టవద్దని మిల్లర్లను హెచ్చరించారు. భారత ఆహార సంస్థకు సిఎంఆర్ బియ్యం త్వరితగతిన అప్పగించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, సరఫరాల సంస్థ జిల్లా మెనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారి కొండల్ రావు, జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు తదితరులున్నారు.

అంగారిక టౌన్ షిప్ 4వ విడత ప్రీ బిడ్ సమావేశానికి ఏర్పాట్లు చేయండి

- మే 27న ఉదయం 11 గంటలకు నుస్తులాపూర్ రైతు వేదికలో ప్రిబిడ్ సమావేశం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కరీంనగర్ ప్రభాతవార్త: అంగారిక టౌన్ షిప్ 4వ విడత ప్లాట్ల వేలం కొరకు ప్రీబిడ్ సమావేశం ఏర్పాటు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 4వ విడత అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 4వ విడతలో 75 ప్లాట్ల వేలానికి సంబంధించి జూన్ 8న నిర్వహించనున్న వేలం కార్యక్రమానికి, ప్రిబిడ్ సమావేశాన్ని మే 27 ఉదయం 11 గంటలకు తిమ్మాపూర్ మండలం నుస్లాపూర్ గ్రామ రైతువేదిక ప్రాంగణంలో నిర్వహించాలని తెలిపారు. 4వ విడత ప్లాట్ల వేలానికి సంబంధించిన ప్రజలకు చేరేలా ప్రచారం జరగాలని, జనసమూహాలు అధికంగా ఉండే, ప్రధాన కూడలలో ప్లెక్సీలను ఏర్పాటు చేయాలని, పాంప్లెట్స్ పంచాలని తెలిపారు. ప్లాట్ల వద్ద విద్యుత్ రోడ్డు మార్గాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిర్మాణాలకు అనుమతులు సులువుగా లభించేలా చూడాలని తెలిపారు. గతంలో వేలం ద్వారా ప్లాట్లను సొంతం చేసుకొని వాయిదాల సక్రమంగా చెల్లించని వారికి నోటీసులు జారిచేసి త్వరగా వాయిదాలను చెల్లించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావతన, ఎడి సర్వే లాండ్ రికార్డ్ అధికారి అశోక్, డిటి సిపిఓ అంజయ్య, స్వగృహ ఎఈ చిరంజీవి, తిమ్మాపూర్ తహసిల్దార్ కనకయ్య, కలెక్టరెట్ సూపరింటెండెంట్ సురేఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ పై నజర్

- విత్తనాల సరఫరా పై పోలీస్ యంత్రాంగం నిఘా
- నకిలీ విత్తనాలు అమ్మకాలు చేపడితే కఠిన చర్యలంటున్న పోలీసులు
- ఇప్పటికే గ్రామాల్లోకి విస్తృంచేందుకు సన్నహాలు
- మండల వ్యాప్తంగా వ్యవసాయ, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు

కోనరావుపేట,ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో నకిలీ విత్తనాల సరఫరా పై పోలీస్ శాఖ నజర్ పెట్టింది. వ్యవసాయ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఈ నెలాఖర్ నుంచి దాడులు చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు. గతంలో నకిలీ విత్తనాల సరఫరా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో కొంత వరకు విత్తనాల సరఫరా అయినప్పటికి, దాని ప్రభావం చూపలేకపోయింది. కట్టుదిట్టమైనా ఏర్పాట్లు చేయడంతో నకిలీ విత్తనాలను సరఫరా చేసేందుకు వ్యాపారులు భయపడ్డారు. ప్రస్తుతం రోహిణీ కార్తె ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగు కోసం సన్నహాలు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయదారులు సైతం నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు మధ్యవర్తులతో సంప్రదింపులు చేస్తున్నారు. కాగా రైతులు విక్రయించిన వరి ధాన్యం డబ్బులు పూర్తిగా ఖాతాల్లో జమా కావడంతోనే విత్తనాలు కొనేందుకు మొగ్గ చూపుతున్నారు. ఈ నెలాఖర్ వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు పడే ఆవకాశం ఉంది. దీంతో వచ్చే నెల మొదటి వారంలో నకిలీ విత్తనాలు జోరందుకునే ఆవకాశం మొండుగా ఉంది. కోనరావుపేట మండలం ఫర్టిలైజర్స్ 19, విత్తనాలు, పురుగుమందు, ఎరువుల విక్రయ దుకాణాలు 23 వరకు ఉన్నాయి. రైతులు పంటల సాగు కోసం చేసిన పెట్టుబడులు కోసం వ్యాపారులను ఆశ్రయించడం, ఆశించినంతగా పంట దిగుబడులు రాకపోవడంతో రైతులు కొద్దిగా నకిలీ విత్తనాలు వైపు చూస్తున్నట్లు సమాచారం. ఎందుకంటే కంపెనీ విత్తనాలు కొనుగోలు చేయాలంటే అధికంగా మొత్తంలో పెట్టుబడులు కావడంతో, నకిలీ విత్తనాలు తక్కువ ధరకు రావడంతో, వ్యాపారులు సైతం వాటినే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. పూర్తిగా వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతోనే, నకిలీ విత్తనాలు గ్రామాల్లో విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. కాగా వాటిని గ్రామాల్లో రాకుండా పకడ్బంది నిఘాను పోలీస్, వ్యవసాయశాఖల అధికారులు చర్యలు చేపట్టారు. కానీ నకిలీ విత్తనాలను కనిపెట్టడం ఈ సారి కష్టం అవుతుందనీ, ప్రముఖ కంపెనీలకు చెందిన వాటి మాదిరిగానే నకిలీ విత్తనాలను తయారు చేసినట్లు ఒక వ్యాపారి చెప్పడం విశేషం.గతంలో చందుర్తి మండలం నుంచి వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట, లింగంపల్లి మీదుగా మంగళ్లపల్లి, సుద్దాల, పల్లిమక్త, రామన్నపేట, కనగర్తి గ్రామాల నుంచి మండల వ్యాప్తంగా విస్తరించేది. వాటిని అరికట్టేందుకు పోలీస్‌లు, వ్యవసాయ శాఖల అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేస్తారో చూడాలి. నకిలీ విత్తనాల బారిన పడకుండా వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పటి వరకు మండలంలో పోలీస్‌శాఖ, వ్యవసాయశాఖ అధికారులు కలిసి తనిఖీలు చేసిన దాఖాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా రెండు శాఖలు కలిసి నకిలీ విత్తనాలు మండలానికి సరఫరా కాకుండా కట్టుదిట్టమైనా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయండి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి రామగుండం ఎమ్మెల్యే వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నియోజక వర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేదలకు ఉచిత వైద్యం అందుతోందని, ఇంకా ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఫ్లైవింక్లయిన్ యుపిహెచ్‌సి భవన నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి హరీష్ రావు దీనికి సానుకూలంగా స్పందించి, అతి త్వరలో యుపిహెచ్‌సి భవన నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తామని, నర్సింగ్ కళాశాల ఏర్పాటు కోసం నిర్ణయం తీసుకుంటామని తెలియజేసినట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

డబుల్ బ్రెడ్‌రూం పనులు పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని డబుల్ బ్రెడ్‌రూం రగుడు, బైపాస్ నిర్మాణంలను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. గురువారం డబుల్ బ్రెడ్‌రూంల చివరి దశ పనులను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రెడ్ రూం చివరి దశ పనులను వేగవంతంగా పూర్తి చేసి పంపిణి సిద్ధం చేయాలని అన్నారు. డ్రైనేజి,సిసి రోడ్డు వంటి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ,ఎఈ ,అధికారులు పాల్గొన్నారు.

సిఎం నిర్వహించిన సమావేశంకు
హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన గురువారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల నిర్వహణ,పోడు భూములకు పట్టాలు పంపిణీ,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు ఎస్పీలు,ఇతర ఉన్నతాధికారులుతో సమావేశం జరిగింది.ఈ సమావేశం జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష,జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పాల్గొన్నారు.